నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం 25
మార్చి 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# జాలర్ల ముసుగులో... "జీతగాళ్లు"



- లైసెన్సులే లేని కేటుగాళ్లు
- రహస్యంగా నిషిద్ధ అలివి వేట
- కొందరు వ్యాపారస్తులే వారికి అండ
- నరాచి తరహా పరిస్థితులు
- స్థానిక మత్స్యకారుల వేదన అరణ్యరోదనే
- ఉదాసీనంగా మత్స్య శాఖ

**అనంతసాగరం (మేజర్‌న్యూస్) :** ఆ వేటగాళ్లు స్థానికులు కారు.కొందరు వ్యాపారస్తుల అండతో జాలర్ల ముసుగులో ఉన్న కేటుగాళ్లు. పగలు పూట సరుకుల కొనుగోలులో బిజీగా ఉంటారు. రాత్రి అయ్యేసరికి ప్రాజెక్టు లోతట్టుకు రంగ ప్రవేశం చేస్తారు. నిషేధిత అలివి వలలతో వేట సాగిస్తారు. ఎవరు మీరంతా అని స్థానిక మత్స్యకారులు అడిగితే వారిపై గొడవకు దిగుతారు. పెట్టుబడిదారులైన వ్యాపారస్తుల, రాజకీయ నేతల, అధికారుల దన్ను వారికి ఉంటుంది. దీనితో వల విసిరితే కానీ ఓ పూట కడుపు నిండని స్థానిక నిరుపేద జాలర్లు మౌనంగానే అరణ్యరోధన చేయాల్సిన దుస్థితికి అద్దం పడుతున్న వైనం.

సోమశిల జలాశయం వందలాది నిరుపేద మత్స్యకారులకు కల్పతరువుగా ఉంది. ప్రాజెక్టు సమీప గ్రామాల జాలర్లకు మాత్రమే జలాశయంలో వేట సాగించేందుకు అనుమతి ఉంది.అది కూడా ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి, లైసెన్సులు పొంది సూచించిన వలలతోనే వేట చేసేవారికి మాత్రమే. భాగంగా వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఏటా మత్స్యశాఖ ద్వారా కోట్లాది చిరు చేప పిల్లలను కొనుగోలు చేసి సుదూర జిల్లాల నుంచి తరలించి వాటిని జలాశయం లోనికి విడుదల చేస్తూ ఉంటున్న పరిస్థితి. తద్వారా చేప పిల్లల వృద్ధి జరిగి అనంతరం భవిష్యత్తు మత్స్య వేట ద్వారా జాలర్ల జీవనస్థితిగతులు మెరుగుపడు తుందన్న ఉద్దేశం ప్రభుత్వానిది.అయితే ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు పొడుస్తూ, జాలర్ల భవిష్యత్తు మనుగడను ఛిద్రం చేస్తూ దశాబ్దాలుగా కొందరు స్వార్థపరులు జలాశయ సంపదను కొల్లగొడుతున్నారు.

**లైసెన్స్ లే లేని కేటుగాళ్లు...**

ఓ వ్యక్తి మత్స్యకారునిగా గుర్తింపు లైసెన్సు పొందాలంటే ఆ శాఖ అధికారి పెట్టే చిన్నపాటి పరీక్షలను నెగ్గాలి.వల విసిరే,వేట చేసే తీరు ను బట్టి లైసెన్సులు ఇస్తారు.అయితే ఇలాంటి కనీస అర్హతలు పరీక్షించిన సందర్భాలే లేవు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి లైసెన్సులను ఇబ్బడి ముబ్బడి గా ఆ శాఖ ఇస్తుంది. ప్రస్తుతం 375 అధికారిక లైసెన్సులు ఉండగా అనధికార లైసెన్సులు అంతకుమించే ఉన్నాయి అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. పలానా రాజకీయ నాయకుడు చెప్పాడనో, బడా వ్యాపారస్తుడు తమ వారు అని చెబితే ఆ శాఖ ముందు వెనుక చూడకుండా లైసెన్సులు మంజూరు చేస్తున్నారు అన్న ఆరోపణలు ఆది నుంచి వినవస్తున్నాయి.



**రాత్రి వేళల్లో అలివి వేట షురూ...**

సముద్రాలలో మాత్రమే అనుమతించే 500 నుంచి ఓ కిలోమీటర్ వరకు పొడవుగా ఉండే అలివి వల తో వేట జలాశయంలో పూర్తిగా నిషిద్ధం. ఈ వల దోమతెర తరహాలో ఉంటూ చిన్నపాటి చిరు చేప సైతం వలలో చిక్కుకునే పరిస్థితి ఉంది. దీనితో మత్స్య సంపద ఒక్కసారిగా దోచుకొని భవిష్యత్తు వేటకు విఘాతం కలిగించే అవకాశం ఉంది. అయితే స్వార్థపూరిత లావాపేక్ష ధ్యేయంగా ఒక్కసారిగా లక్షాధికారి అవ్వాలి అన్న దురుద్దేశంతో కొందరు వ్యాపారస్తులు నిస్సిగ్గుగా మత్స్య దోపిడీకి పాల్పడుతున్నారు. స్థానిక నిరుపేద జాలర్లు ఈ వేటను వ్యతిరేకిస్తూ ఉండడంతో కొత్త పందాకు తెర లేపారు.తుని, చెన్నై, రాజమండ్రి, కొవ్వూరు, చీరాల,

మిగతా 2లో

## మేకపాటి కోటకు బీటలు

**టిడిపిలో బాబాయ్, వైసీపీ అభ్యర్థిగా కుమారుడు**

**- రాబోయే ఎన్నికల్లో మర్రిపాడు రాజకీయం బాహాబాహీ**



**మర్రిపాడు మేజర్ న్యూస్:** రాష్ట్రంలోనే ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు మండలానికి ప్రత్యేక గుర్తింపు ఉంది.కారణం మేకపాటి సోదరుల సొంత మండలం. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయం రసవత్తరంగా మారనుంది. సుదీర్ఘ రాజకీయ కాలంలో మేకపాటి కుటుంబీకులు ఇరు పార్టీల మధ్య కొనసాగుతున్నారు. దీంతో తొలిసారిగా మండల రాజకీయ పరిస్థితి మారనుందని చెప్పవచ్చు. గత కొన్ని ఏళ్ల నుండి మర్రిపాడు మండలం అటు ఉదయగిరిలో ఉన్న ఇటు ఆత్మకూరులో ఉన్న మేకపాటి సోదరులకు అత్యధిక ఓటింగ్ శాతాన్ని తెచ్చిపెట్టేది. ఈ తరుణంలో ప్రస్తుతం ఆ కుటుంబ సభ్యులు ఇరు పార్టీలో ఉండటం వల్ల ఎంత మేర ఏ పార్టీకి

మిగతా 2లో

## జాతీయ అధికార ప్రతినిధిగా బాధ్యతాయుతంగా పనిచేస్తా

**- చంద్రబాబుకు హృదయపూర్వక ధన్యవాదాలు - పోలంరెడ్డి దినేష్ రెడ్డి**



**నెల్లూరు (మేజర్ న్యూస్) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తానని తెలుగుదేశం పార్టీ నేత పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు పార్లమెంట్ టిడిపి కార్యాయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ ముందుగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గా అవకాశం కల్పించి పార్టీలో మరింత బాధ్యత పెంచిన నారా చంద్రబాబు నాయుడు కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. కోవూరు నియోజకవర్గ ఇంచార్జి గా నియోజకవర్గం సమస్యల మీద గళమెత్తిన నన్ను ఈ ఎన్నికల సమయంలో పార్టీ గొంతుగా జనంలో ఉండమని పార్టీ గెలుపు లో భాగస్వామ్యం కావాలని ఎంతో బాధ్యతతో నమ్మకంతో పదవిని అప్పగించారన్నారు. ఆంధ్రుల అన్నపూర్ణ గా ఉన్న ఆంధ్రప్రదేశ్ నేడు అంధకార ఆంధ్రప్రదేశ్‌గా మారిపోయిందన్నారు. దేశానికే తలమానికంగా నిలిచిన రాష్ట్రం నేడు అప్పుల మయం అయ్యిందని మాఫియా అడ్డాగా మారుతోంది అని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో మళ్లీ వెలుగులు నిండాలంటే చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్నారు.

## ప్రసన్న పద్ధతి మార్చుకో



- ఎన్ని పార్టీలు మారావో గుర్తుచేసుకో
- దమ్ముంటే విజయ్ సాయి రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి
- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

2

## ప్రసన్నా... నోరు అదుపులో పెట్టుకో

**- కొండపల్లి గురవయ్య దగ్గర నుంచి నీ చరిత్ర చెప్పమంటావా**

**- ప్రసన్న పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన రూప్ కుమార్ యాదవ్**



**నెల్లూరు (మేజర్ న్యూస్) :** కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యా దవ్ హెచ్చరించారు. నెల్లూరు నగరంలోని డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ ప్రసన్న కుమార్‌రెడ్డి గురించి మాట్లాడితే ఆయన తట్టుకోలేదన్నారు. మాట్లాడడం

మిగతా 2లో

# జాలర్ల ముసుగులో... "జీతగాళ్లు"

ఏలూరు తదితర సుదూర ప్రాంతాల నుంచి అలివి వేటలో నైపుణ్యం కలిగిన వారిని జీతాలు, అడ్వాన్సులు ఇస్తూ ఈ వేటను ప్రోత్సహిస్తున్నారు. జలాశయం లోతట్టున రాత్రి వేళల్లో యదేచ్ఛగా వేట సాగుతోంది. వేట చేసే జతగాళ్లకు తాత్కాలిక నివాసాలు, కావలసిన వంట పాత్రలు, సామాగ్రి అందించేందుకు మరికొందరిని కూలీలుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ప్రాజెక్టు లోతట్టున చర్చి మొండి, చిన్న కొండ, మేకల మొండి, బెస్తపల్లి తదితర ప్రాంతాలలో జీతగాళ్లు ఉన్నారు.గత కొన్ని దశాబ్దాలుగా ఈ తంతు ఏదేచ్ఛగా సాగుతోంది.

**నరాచి తరహా పరిస్థితులు?**

కే జి ఎఫ్ సినిమా తరహాలో సోమశిల జలాశయం లో తట్టున కూలికంటూ, జీతాల కంటూ వచ్చిన స్థానికేతర జాలర్లు భయంకర శ్రమలకు గురి అవుతున్నారన్న అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది.ఓ అలివి వల లాగాలంటే సుమారు 20 నుంచి 30 మంది కూలీలు అవసరం అవుతారు.రాత్రివేళ వలవేసి మరుసటి రోజు అదే సమయాన నీటి నుంచి వలను వెలికి తీయాల్సిన పరిస్థితి. కొన్ని గంటలపాటు తీవ్రంగా శ్రమిస్తే తప్ప అంత సులువుగా లక్షల్లో మత్స్య సంపద బయటికి రాని పరిస్థితి. అంతటి శారీరక శ్రమను తట్టుకునేందుకు వారి కోసం ప్రత్యేకంగా నాటు సారాను తయారు చేస్తారు అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఏటువంటి అనారోగ్య పరిస్థితులు ఉన్న వచ్చిన కూలీలు లేదా జీతగాడు చచ్చినట్టు పనికి ఉపక్రమించాల్సిందే. సేద తీరేందుకు ప్రయత్నిస్తే అక్కడ పర్యవేక్షకుడిగా ఉన్న వ్యక్తో లేదా, వ్యాపారస్తుని ఇంటి సభ్యుడో వారిని దుర్భాషలాడటమే కాదు శారీరిక చిత్రహింసలకు కూడా గురిచేస్తారు అన్న తీవ్ర విమర్శలు ఉన్నాయి.అంతటి భయంకరమైన పరిస్థితి నుంచి అక్కడి వారి నిఘా నుంచి ఏ ఒక్కరూ తప్పించుకుని బయటపడే పరిస్థితి లేదు. ఇలా ఏదో సంపాదించుకుందామని ఆశతో కూలీగా వచ్చే సుదూర ప్రాంత వేటగాళ్లకు ఇక్కడి నుండి డబ్బుతో కాక ఏదో ఒక జబ్బుతో, లేక వ్యాపారస్తులకే అప్పు పడి మరి వారి దయాదాక్షిన్యాల మీద ఇంటికి వెళ్లాల్సిన దుస్థితి ఉంది. ఇలాంటి చిత్రహింసల నేపథ్యంలోనే గతంలో ఇద్దరు జాలర్లు మృత్యువాత పడ్డారని అప్పట్లో తీవ్ర చర్చ సాగింది. పోలీసులు విచారణలు జరిపిన సందర్భాలు ఉన్నాయి. తెలిసి బయటపడినవి మచ్చుకు రెండు మూడు మాత్రమేనని అలాంటి సంఘటనలు ఇంకా నిగర్భంగా మరెన్నో ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ఉదాసీనంగా మత్స్యశాఖ..**

100 మీటర్లు మించి ఏ వల వినియోగం జలాశయంలో చేపట్టరాదని, వేట సాగించే క్రమంలో వలలకు చిన్నపాటి చిరు చేపలు పడితే వాటిని నీటిలోకి వదిలి వేయాలని, ప్రతి ఒక్క జాలరి వేట సాగించే సమయంలోనూ తప్పక లైసెన్సులను దగ్గర ఉంచుకోవాలని, ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. అయితే జలాశయంలో ఏ ఒక్క నిబంధన పాటిస్తున్న దాఖలాలే లేవు. అందుకు అధికారులు, వ్యాపారుల లోపాయ కార ఒప్పందమే, ముడుపుల మహానందమే అని సర్వత్ర ఆరోపణలు వినవస్తున్నాయి. ఆ శాఖ అధికారుల గృహాలలో ఏదైనా ప్రత్యేక కార్యక్రమం జరగబోతుంది అంటే ముందస్తుగానే వ్యాపారులు అయ్యగారు కోరిన లేక తమకు నచ్చిన విలువైన వస్తువులను గురుభక్తిగా సమర్పిస్తూ ఉంటారు అని విమర్శలు బాహాటంగానే వినవస్తున్నాయి. అందుకే ఎంతో ఆవేశంతో జలాశయం వద్దకు వచ్చే అధికారి తిరిగి వెళ్లేటప్పుడు ఎంతో సంతోషంగా వెళుతున్నాడు అని ఇంతలో ఏ మార్పు జరిగిందని సర్వత్ర అనుమానిస్తున్నారు. ఇకనైనా అధికారులు మామూళ్ల మత్తు వీడి, లోపాయ కార ఒప్పందాలకు స్వస్తి పలికి మత్స్య దోపిడీ దారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక జాలర్లు కోరుతున్నారు.

# ప్రసన్నా... నోరు అదుపులో పెట్టుకో

మొదలు పెడితే నీకన్నా గలీజుగా మాట్లాడుతామని, ప్రసన్న చరిత్రను వీధిలో పెడతామని హెచ్చరించారు. నెల్లూరు జిల్లా నుండి పుచ్చలపల్లి,నేదురుమల్లి, నల్లపురెడ్డి లాంటి వారు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన చరిత్ర ఉందని, ఎంతోమంది జిల్లాకు వన్నె తీసుకువచ్చారన్నారు. తాము కొండపల్లి గురవయ్య దగ్గరనుండి మాట్లాడడం మొదలు పెడితే ప్రసన్న కుమార్ రెడ్డి తట్టుకోలేరన్నారు. ఇంగిత జ్ఞానం మరిచి మాట్లాడుతున్న ప్రసన్న అన్నకు మా గురించి బాగా తెలుసని విమర్శలు చేయడం మొదలు పెడితే నీకన్నా ఎక్కువ చేస్తామన్నారు. నిన్న మొన్నటి దాకా వేమిరెడ్డి ఇంటిదగ్గర కు వచ్చి వాళ్ళ కాళ్ళ దగ్గర తిరిగిన విషయం మరిచి పోయావా అంటూ ప్రసన్నకు సెటైర్లు వేశారు. విజయసాయిరెడ్డి ఇది విశాఖ కాదు నెల్లూరు అని కనీసం విజయ్ సాయి రెడ్డికి నెల్లూరులో ఓటు కూడా లేదన్నారు. విజయ్ సాయి రెడ్డికి పరిమించే ప్రాంతంలో కనీసం కార్పొరేటర్ పేరు కూడా తెలియకపోవడం పై ఆయన ఎద్దేవా చేశారు.విజయ్ సాయి రెడ్డికి తాను పర్యటించే ప్రాంతంలో కనీసం కార్పొరేటర్ పేరు కూడా తెలియకపోవడం పై ఆయన ఎద్దేవా చేశారు. నీ అల్లుడు అరవిందో కంపెనీల పేరుతో విశాఖ నుండి,పోర్టుల నుండి ఏమీ చేస్తున్నాడో తెలియదా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మళ్ళీ రాదని తెలిసి మీ అల్లుడు చేత 50 కోట్లు బిజెపి పార్టీకి ఇప్పించావు కదా అని ప్రశ్నించారు. రూ.150 కోట్లతో విశాఖ లో ప్యాలెస్ కడుతున్న సాయిరెడ్డి నిరుపేద అంటూ ఎద్దేవా చేశారు. విజయ సాయిరెడ్డిని నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించగానే నెల్లూరు జిల్లాలో ప్రజలు తమ స్థలాలకు కంచెలు వేసుకుంటున్నారన్నారు.

# మేకపాటి కోటకు బీటలు

ఆధిక్యంలో లభిస్తుందో అంతుచిక్కని పరిస్థితి నెలకొంది. జిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి మర్రిపాడు మండలంలో మేకపాటి కోటకు బీటలు తప్పవని చర్చనీయాంశమైంది. గతంలో మేకపాటి సోదరులు ఎవరైనాప్పటికీ వాళ్లు ఏ పార్టీలో ఉన్నప్పటికీ వారి హవానే కొనసాగేది. అంతేకాకుండా మేకపాటి సోదరుల వారి మీద ప్రజలకు ప్రత్యేక అభిమానం కూడా ఉండేది. కానీ నేడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. కారణమేమిటంటే మేకపాటి సోదరుల మధ్య విభేదాలు కారణమే. అంతేకాకుండా ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరడం విధితమే. ఈ తరుణంలో ఆత్మకూరు వైసీపీ పార్టీ అభ్యర్థిగా మేకపాటి విక్రం రెడ్డి బరిలో ఉన్నారు. దీంతో బాబాయ్ తెలుగుదేశం పార్టీలోనూ కుమారుడు వైసీపీ అభ్యర్థిగాను ఉండటం చేత ఎంత మాత్రం రాజకీయానికి తెర లేపుతుందో అంతుచిక్కని పరిస్థితి. ఫలితంగా మేకపాటి కోటకు బీటలు పడతాయని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి స్వగ్రామమైన మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి లోనే ఉంటూ పలువురు నాయకులతో నిత్యం చర్చిస్తున్నట్లు సమాచారం. రచ్చబండ సమావేశాలు కూడా ప్రారంభించారు. మరోపక్క వెంకటగిరి శాసనసభ్యులు మాజీ మంత్రి ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఇటీవల కొన్ని రోజుల క్రితం మర్రిపాడులో తన నివాసంలోని మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని కలసి సహకరించమని కోరడం కూడా జరిగింది. అదే నేపథ్యంలో ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు శాసనసభ్యులుగా పని చేస్తున్నప్పుడు రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులుగా మండల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన ఘనత ఇంకా ప్రజల హృదయాల్లో నిలిచి ఉంది. దీంతోపాటుగా ఆ రోజుల్లోనే మండలంలోని ఆయన అనుచరులు ఉండనే ఉన్నారు. మండల పరిధిలోని చాబోలు గ్రామానికి చెందిన పుట్టం సోదరులు టిడిపి గూటికి రానే వచ్చారు. మర్రిపాడు మాజీ మండల అధ్యక్షుడు పుట్టం బ్రహ్మానంద రెడ్డి ఆయన సోదరుడు చాబోలు సర్పంచ్ పుట్టం శ్రీనివాసులు రెడ్డిలు కలిసి మండలంలోని టిడిపిలోకి చేరేటట్లు ఆహ్వానిస్తున్నారు. గతంలో ఆర్థిక శాఖలో పనిచేస్తున్నప్పుడు మేకపాటి స్వగ్రామమైన బ్రాహ్మణపల్లి పంచాయతీ సర్పంచి పదవిని దక్కించుకున్న దాఖలాలు ఉన్నాయి. మేకపాటి సోదరులు నిలబెట్టిన సర్పంచ్ అభ్యర్థి ఓడిపోవడంతో రాష్ట్రమంతా చర్చనీయాంశమైంది. ఆ తరువాత రాష్ట్ర విభజనతో ఆత్మకూరుకు దూరమైన ఆనం తిరిగి టిడిపి తీర్థం పుచ్చుకొని బరిలోకి దిగి రానున్నారు. అప్పట్లో ఆనంకు మర్రిపాడు మండలం తరుపున కుడి భుజంగా ఉన్నటువంటి మాజీ మండల అధ్యక్షుడు పుట్టం బ్రహ్మానంద రెడ్డి ఆయన వెంటే నడుస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి టిడిపిలో చేరడంతో మర్రిపాడు మండలంలో వైసీపీకి షాక్ తగిలిందనే చెప్పవచ్చు. ఇక వైసిపి అభ్యర్థి మరియు ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గత మూడేళ్లుగా మండల అభివృద్ధికి పెద్దగా తోడ్పాటును ఇవ్వలేదని పలువురు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, సీసీ రోడ్లకే పరిమితం అయ్యారని విమర్శలు తావిస్తున్నాయి. ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టకపోయినా వివాద రహితుడుగా మన్ననలు పొందాడు. అయితే మండల వైసీపీ శ్రేణుల్లో అసమ్మతి సెగ కొనసాగుతుందని స్పష్టంగా అర్థం అవుతుంది. ఆత్మకూరు శాసనసభ్యులుగా మేకపాటి విక్రం రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి గ్రామాల్లోని సీనియర్ క్యాడర్ను పక్కనపెట్టి యువతకు ప్రాధాన్యం ఇవ్వడంతో అసమ్మతి సెగ కొనసాగుతుందని చెప్పవచ్చు. దీంతోపాటుగా గ్రామాల్లో వచ్చినటువంటి పనులకు సంబంధించి కూడా విభేదాలు తలెత్తునడంతో కొంతమేర వైసీపీకి ఆ గ్రామాల్లో షాక్ తగిలే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. వైసీపీలో ప్రాధాన్యం ఇవ్వని క్యాడర్ను ఇప్పటికైనా కలుపుకొని వెళ్లకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని చెప్పవచ్చు. ఇక మండల వైసీపీ నాయకుల విషయానికొస్తే వైసీపీ కన్వీనర్ బర్రా వెంకట సుబ్బారెడ్డి పై అసమర్థ్యగా నెలకొని ఉంది. దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి హయాంలో మండలంలోని చిలకపాడు గ్రామానికి చెందిన బొర్రా వెంకటసుబ్బారెడ్డిని మండల కన్వీనర్ గా నియమించడం జరిగింది. ఆయన నూతనంగా రాజకీయాల్లోకి రావడంతో మండలంపై పట్టు సాధించలేకపోయారు. ఈ తరుణంలో మాజీ మండల వైసీపీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి లు మండలంలోని రాజకీయాన్ని నడిపిస్తున్నారు. అయితే మర్రిపాడు మండలంలో రాబోయే ఎన్నికలు ఇరు పార్టీల మధ్య బాహాబాహీగా రాజకీయం కొనసాగునుంది.

# ప్రసన్న పద్ధతి మార్చుకో

**నెల్లూరు (మేజర్ న్యూస్) :** కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మీద చేసిన విమర్శల బాష సరిగాలేదని ఆయన పద్ధతి మార్చుకోవాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వైసీపీ నేతలుఉచ్చ నీచాలు మరిచి వ్యవహరిస్తున్నారన్నారు. ప్రతిపక్ష నేతలు, కార్యకర్తల మీద సోషల్ మీడియాలో దాడులు చేస్తున్నారని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సోషల్ మీడియా ద్వారా వేధింపులకి గురి చేస్తున్నారన్నారు.వైసీపీ పెయిడ్ ఆర్టిస్టుల ద్వారా కొన్ని యూ ట్యూబ్ ఛానెల్స్ కొనుగోలు చేసి ప్రతిపక్షాలపై మానసికంగా దాడి చేస్తున్నారని సీఎం జగన్ చెల్లెలు షర్మిల, సునీతపై సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేయిస్తున్నారన్నారు.కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతున్న బాష అత్యంత అభ్యంతరకరమని ప్రసన్న కుమార్ రెడ్డికి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వరుసకు చెల్లెలి వరుస అవుతుందన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణిని ఆలయానికి పిలిచి యాగం చేపించి వారిద్దరిని ఆదిదంపతులు అని కీర్తించిన వ్యక్తి ప్రసన్న కుమార్ రెడ్డి నేడు వాడు పార్టీ మారగానే విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రసన్న తన తీరు మార్చుకోకుంటే ఘాటుగా సమాధానం చెబుతామని హెచ్చరించారు. రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డి నెల్లూరులో గెలుస్తారన్న నమ్మకం లేక తన పదవికి కూడా రాజీనామా చేయలేదన్నారు దమ్ముంటే రాజీనామా చేసి పోటీ చేయాలని సవాల్ విసిరారు

# రెడ్ క్రాస్ కు రూ. 25,00,000 విరాళం.

**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్:**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ లో ఉన్న తలసేమియా డే కేర్ సెంటర్ అబివృద్ధి కొరకు ఆదివారము నాడు దాతలు డి పి గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ దిలీప్ జైన్ , వారి తనయులు రాహుల్ జైన్ రూ. .25,00,000/- ల చెక్ ను వారి తల్లి జ్ఞాపకార్థం విరాళంగా రెడ్ క్రాస్ ఛైర్మన్ పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి కి అందచేశారు. ఈ సంధర్భంగా ఛైర్మన్ శ్రీ పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆద్వర్యములో నిర్వహిస్తున్న కాన్సర్ హాస్పిటల్, స్పాస్టిక్స్ సెంటర్, బ్లడ్ సెంటర్, వై ఆర్ జి కేర్, తలసేమియా డే కేర్ సెంటర్ ను ఒక సంవత్సర కాలంలో ఆధునీకరించి అత్యుత్తమ సేవలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలియచేసారు. అందులో భాగమైన తలసేమియా డే కేర్ నందు తలసేమియా బాదితులకు ఉచితముగా సంవత్సరమునకు 1500 యూనిట్స్ రక్తాన్ని అందిస్తూ వారికి అన్నీ రకాలుగా సహాయ సహకారాలను రెడ్ క్రాస్ అందిస్తుందని తెలియజేశారు. రాబోయే రోజుల్లో తలసీమియా క్లినిక్ ను 20 పడకల క్లినిక్ గా అభివృద్ధి చేసి తలసీమియా బాధిత చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ ఛైర్మన్ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాతలను సత్కరించి అభినందించారు. డాక్టర్ ఎస్.సీత, తలసేమియా ప్రాజెక్టు కన్వీనర్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధి గురించి రెడ్ క్రాస్ ద్వారా అవగాహన సదస్సులను నిర్వహిస్తు , అందిస్తున్న సేవలను వివరిస్తూ చిన్నారులను తలసేమియా రహితులుగా మార్చే కార్యక్రమములో విజయం సాధిస్తున్నట్లుగా తెలియజేసారు. తలసేమియా కమిటీ మెంబర్ల సహాయ సహకారాలను గురించి కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కోశాధికారి సురేష్ కుమార్ జైన్, మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్, ఎడవలి సురేష్, గునపాటి ప్రసాద్ రెడ్డి, కలికి శ్రీహరి రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, వాకాటి విజయ కుమార్ రెడ్డి, ఎం.వి సుబ్బారెడ్డి, తల సేమియా కన్వీనర్ డాక్టర్ సీత, కొకన్వీనర్ పర్వీన్, క్యాన్సర్



హాస్పిటల్ కొ కన్వీనర్ కమలేశ్ జైన్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ టి. లక్ష్మి, డిసాస్టర్ కన్వీనర్ టి. భాస్కర్ రెడ్డి,కో కన్వీనర్ విజయ్ భాస్కర్, ఎ ఆర్ వి క్లినిక్ కన్వీనర్ బిరుదువోలు వెంకు రెడ్డి, స్పాస్టిక్స్ సెంటర్ కో కన్వీనర్ శ్రీ యన్ బలరామయ్య నాయుడు, మెడికల్ షాప్ కన్వీనర్ యు. మురళి క్రిష్ణ, బ్లడ్ సెంటర్ కన్వీనర్ , సి.హెచ్ అజయ్ బాబు, వై అర్ జి కేర్ కన్వీనర్ లోకేష్, మొర్గ్ కన్వీనర్ సాయిరాం భగవాన్ మహావీర్ జైన్ ట్రస్ట్ సెక్రెటరీ జె.పి జైన్ ,సభ్యులు ధర్మేంద్ర జైన్ రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఉద్యోగి మృతి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం వెంకటరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కేత విష్ణువర్ధన్ రెడ్డి అనే సచివాలయ ఉద్యోగి ఆదివారం విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. పొలంలో మోటార్ రిపేర్ చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. విష్ణువర్ధన్ రెడ్డి మండలంలోని కామిరెడ్డిపాడు సచివాలయంలో సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో తాజ్ మస్రూర్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

### జాతీయ క్షయ వ్యాధి నిర్మూలనపై ర్యాలీ



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన అనంతసాగరంలో ఆదివారం జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన పై ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం నుంచి ప్రారంభించిన ర్యాలీని గ్రామంలోని పురవీధుల గుండా నిర్వహించారు. చేయి చేయి కలుపుదాం క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం అనే నినాదంతో కార్యక్రమం చేపట్టారు. ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించి వైద్యుల సలహాతో మందులను తీసుకుంటే జబ్బు తీవ్రం కాకుండా నివారించవచ్చని ఆరోగ్య సిబ్బంది తెలిపారు.

### ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరవేసేందుకు తమ వంతు కృషి చేస్తాం..

### సర్పంచ్ మంగళ తిరుముల



**జలదంకి, మేజర్ న్యూస్ :-**ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరవేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని లింగరాజు అగ్రహారం సర్పంచ్ మంగళ తిరుమల తెలిపారుఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి తాగేటివారిపాలెంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.జలదంకి మండలం లింగరాజు అగ్రహారం పంచాయతీలోని తాగేటివారిపాలెంలో సర్పంచ్ మంగళ తిరుమల ఆధ్వర్యంలో స్థానిక నాయకులు కొండ్రపాటి రామారావు,గుర్రం ప్రవీణ్ లతో కలసి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా వారు తాగేటివారిపాలెంలో ప్రతి ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలు పంపిణీ చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఇవ్వబోయే పథకాలను గురించి వివరించారు.అనంతరం సర్పంచ్ మంగళ తిరుమల మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో లింగరాజు అగ్రహారం పంచాయతీ నుంచి తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకొని వచ్చేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.

### అన్నా క్యాంటీన్ మూసివేత

**వింజమూరు మేజర్ న్యూస్** ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఉదయగిరి వింజమూరు పట్టణాలలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లకు అంతరాయం ఏర్పడిందని మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి తెలిపారు. .ఇప్పటివరకు మన ఫౌండేషన్ ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ల ద్వారా సుమారు లక్ష మంది కి భోజన సదుపాయం కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ఉదయగిరి నియోజకవర్గంలో మన ఫౌండేషన్ సేవలు విస్తృతం చేస్తామని ఆయన అన్నారు

## చిచ్చర పిడుగులు ఈస్ట్ వుడ్స్ కరాటే చిన్నారులు





**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు గ్రామ సమీపంలో ఉన్న ఈస్ట్ వుడ్స్ ఇంగ్లీష్ పాఠశాల చిన్నారులు కరాటేలో చిచ్చరపిడుగుల్ల తమ ప్రతిభను కనబరిచారు పాఠశాలకు చెందిన 12 సంవత్సరాల వయసు కలిగి ఏడవ తరగతి చదువుతున్న ఎం నిఖిల్ ఆర్య నెల్లూరు జిల్లా టైక్వాండో టోర్నమెంట్ లో రెండు పర్యాయాలు బంగారు రెండు బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నాడు అదేవిధంగా ఇండియా టోర్నమెంట్ లో స్టిక్ ఫైట్ లో సిల్వర్ పథకం టీం ఫైట్లో బ్రాంజ్ మెడల్ను సాధించారు అదే పాఠశాలకు చెందిన కె హెచ్ నితీష్ కుమార్ ఏడవ తరగతి చదువుతూ జిల్లా స్థాయి తైక్వాండ పోటీలో రెండు బంగారు పథకాలను సాధించి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు సౌత్ ఇండియా టోర్నమెంట్ లో కర్ర సాము పోటీలో బంగారు పతకం టీం ఫైట్ లో బ్రాంజ్ మెడల్ ను సాధించారు అలాగే ఐదవ తరగతి చదువుతున్న చిన్నారి పి మైథిలి టైక్వాండో రెండు సంవత్సరాలుగా శిక్షణ పొందుతూ జిల్లాస్థాయి తైక్వాండ్ పోటీలలో పాల్గొని ఒకసారి బంగారు పతకం రెండుసార్లు సిల్వర్ పథకాలను సాధించి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు రాష్ట్రస్థాయి కర్ర సాము పోటీలలో మరియు సౌత్ ఇండియా టోర్నమెంట్స్ లో ఒక్కొక్క బంగారు పథకాలు సాధించింది అదే విధంగా మరో చిన్నారి ఏడు సంవత్సరాలు వయసు కలిగింది పి విజ్ఞ శ్రీ యూకేజీ నుండి టైక్వాండో శిక్షణ పొందింది ఆ చిన్నారి జిల్లా స్థాయి తైక్వాండ పోటీలలో ఒకసారి గోల్డ్ మెడల్ రెండుసార్లు సిల్వర్ మెడల్ను సాధించి అబ్బురపరిచింది అదేవిధంగా రాష్ట్రస్థాయి పోటీలలో కూడా పాల్గొన్నారు సౌత్ ఇండియా కర్రసాము పోటీలలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించింది యు మంజుష్ అను ఆరవ తరగతి విద్యార్థి సంవత్సరం రోజులుగా శిక్షణ పొంది జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడు రాష్ట్రస్థాయి కర్ర స్వాములో గోల్డ్ మెడల్ టీం ఫైట్లో సిల్వర్ మెడల్ ను సాధించి తమ ప్రతిభను చాటాడు అదే విధంగా మరో చిన్నారి యు నందీష్ నాలుగవ తరగతి చదువుతూ టైక్వాండో శిక్షణ పొందారు ఈ చిన్నారి రాష్ట్రస్థాయి కర్రసాము పోటీలలో గోల్డ్ మెడల్ సౌత్ ఇండియా కర్రసాములో సిల్వర్ మరియు బ్రాంజ్ మెడల్ను సాధించారు ఈ చిన్నారులను ఆ పాఠశాల యాజమాన్యం సుధీర్ కుమార్ రెడ్డి డి ప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించండిఈస్ట్ వుడ్స్ పాఠశాలలో రెండు సంవత్సరాలుగా శిక్షణ ఇస్తున్నఈస్ట్ వుడ్స్ ఇంగ్లీష్ పాఠశాలలో రెండు సంవత్సరాలుగా కరాటే మరియు టైక్వాండ్ లో శిక్షణ ఇస్తున్నాను చిన్నారులు చాలా చురుగ్గా ఉత్సాహంగా శిక్షణ పొందుతున్నారు ఇప్పటివరకు జిల్లా మరియు రాష్ట్ర స్థాయి పోటీలలో సుమారు 35 పైగా మెడల్స్ సాధించాను అంతేకాకుండా జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో మా చిన్నారులను పోటీకి నిలిపి అద్భుత విజయాలు సాధించాలనేదే నా ఉద్దేశం అదే నా లక్ష్యం బి జరుబాబ్బేలు నేషనల్ రెఫరీ మరియు ఇంటర్నేషనల్ ప్లేయర్.

## ట్రాఫిక్ సిగ్నల్స్ అనే సబ్జెక్టు నా జీవితాన్ని మార్చింది : ఇందుమతి మాస్టర్



**వింజమూరు మేజర్ న్యూస్.** ఆధ్యాత్మిక మాత్రలలో ఇమిడి ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ అనే టాపిక్ ద్వారా నా జీవితాన్ని మార్చుకొని, బ్రహ్మానందం లో ప్రశాంతంగా జీవిస్తున్నానని నెల్లూరు సీనియర్ పిరమిడ్ మాస్టర్ స్పిరిచువల్ టాబ్లెట్స్ ప్రమోటర్ ఇందుమతి అన్నారు. వింజమూరులోని శ్రీ వేద వ్యాస వశిష్ట పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రము నందు ఆదివారం- ఆత్మజ్ఞానం కార్యక్రమంలో భాగంగా ఆమె పాల్గొని వారి యొక్క అమూల్యమైన జ్ఞానాన్ని అద్భుతంగా అందించారు .వారు ధ్యానానికి రాకముందు మంచం మీద ఉండి 12 రకాల జబ్బులతో తీవ్ర అస్వస్థకు గురై, జీవచ్ఛవంలా ఉండి ఎప్పుడెప్పుడు భూమి మీద నుంచి వెళ్ళిపోవాలని తీవ్రమైన నిరాశ ,నిస్పృహలతో విరక్తి చెంది ఉన్నది. అలాంటి పరిస్థితులలో ధ్యానము ద్వారా రోజుకి 12 గంటలు సాధన చేసి అన్ని రకాల వ్యాధులను నయం చేసుకొని ప్రస్తుతం సంపూర్ణమైన ఆరోగ్యంతో ,చక్కటి జ్ఞానంతో ఉన్నట్లు తెలియజేశారు .ట్రాఫిక్ సిగ్నల్స్ గూర్చి చక్కటి అవగాహన కల్పించి వీటి ద్వారా మన జీవితంలో ఎలాంటి మార్పులు వస్తాయో దానికి ఉదాహరణ నేనేనని అద్భుతంగా వివరించారు. వారి యొక్క జ్ఞానం అందర్నీ అద్భుతంగా ఆకర్షించింది. చాలా శ్రద్ధగా, చక్కగా అందరూ క్లాస్ విన్నారు మాస్టర్ ని శాలువాతో సత్కరించారు. హాజరైన ధ్యానులందరికీ అలగానిపాడు గ్రామానికి చెందిన సరోజినమ్మ గారు చక్కటి జ్ఞాన ప్రసాదం అందించారు. మహాకరుణ -శాకాహార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హేమలత, ఉమా ,రాజేశ్వరి, కృష్ణవేణి, పార్వతి ,లక్ష్మీదేవి, ప్రమీల, నారాయణరెడ్డి ,సుబ్బారెడ్డి, ఆచారి ,గురవయ్య ఇంకా 70 మంది ధ్యానులు పాల్గొన్నారు.

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు

### మేకపాటి రాజ గోపాల్ రెడ్డి విజయీభవ యాత్ర కి బ్రహ్మరథం పట్టిన ప్రజలు...



కొండాపురం మేజర్ న్యూస్:: మండలంలోని వెలిగండ్ల గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ నుండి 10 కుటుంబాలు ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం తూర్పు ఎర్రబల్లి పంచాయతీ లో బసిరెడ్డి పల్లి అన్నంవారి పల్లి కొత్తపల్లి కొట్టేవారి పల్లి ఎస్సి ఎస్టీ కాలనీ లలో మేకపాటి రాజ గోపాల్ రెడ్డి విజయీభవ యాత్ర భారీ జనసందోహం తొ జరిగింది. స్వచ్ఛంధంగా మహిళలు వృద్దులు ప్రజలు మండుటెండ ని లెక్కచేయకుండా మేకపాటి రాజ గోపాల్ రెడ్డి విజయీభవ యాత్ర లో పాల్గొని జై జగనన్న జై మేకపాటి రాజ గోపాల్ రెడ్డి అన్న అనే నినాదాల్తో హెూరెత్తించారు. ఈ సందర్భంగా ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం సమన్వయ కర్త మేకపాటి రాజ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశం లోనే మంచి చేసి ఉంటేనే ఓటు వేయండి అని అడిగే ఒకేఒక దమ్మున్న నాయకుడు జగనన్న అని.. ప్రతి సంక్షేమ పదకం పేదల ఇళ్లకి నేరుగా చేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి జగనన్న ధి అని గత నలభై సంవత్సరాలు గా ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి కొరకు సొంత నిధులు వెచ్చించి పనిచేసింది మా కుటుంబం ఎ అని మేకపాటి రాజ గోపాల్ రెడ్డి అన్నారు. పేదరికం రూపుమాపి ప్రతి ఒక్కరిని మంచిగా చూసుకోవాలని పరితపిస్తున్న జగనన్న ని తిరిగి ముఖ్యమంత్రి చేసుకునేందుకు మే లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకపాటి రాజ గోపాల్ రెడ్డి అను నాకు ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి కి ఇద్దరికి రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు

## పెట్రోల్ బంకులను తనిఖీ చేసిన తాసిల్దార్

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం లోని పెట్రోల్ బంకులను తాసిల్దార్ నరసింహారావు తనిఖీలు చేశారు. పెట్రోల్ డీజిల్ నిల్వలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పెట్రోల్ నాణ్యతను తనిఖీ చేసి యజమానులకు పలు సూచనలు చేశారు.నిర్ణీత ధర కంటే అధికంగా వ



### జిల్లా స్థాయి పండరి భజన పోటీలులో విజేత గా శ్రీనివాసులు యాదవ్..



పొదలకూరు మేజర్ న్యూస్.. మండలం లోనే తాటిపర్తి గ్రామంలో శ్రీ రుక్మిణీ సమేత శ్రీ పాండురంగస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించారు.నెల్లూరు జిల్లా స్థాయి పండరి భజన పోటీల్లో భజన గురువు చీర్ల శ్రీనివాసులు యాదవ్ బృందానికి మొదటి బహుమతి లభించింది. మహిళా కోలాటంలో గంగిరెడ్డి బృందం విజేతగా నిలిచారు. అలాగే చెక్కభజనలో రవీంద్ర రెడ్డి బృందం విజయం సాధించారు. గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు ఘనంగా సన్మానించి, నగదు బహుమతులు అందించారు. అనంతరం రుక్మిణీ సమేత పాండురంగస్వామి కల్యాణం కనులు పండుగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణం, భజన పోటీలను తిలకించారు. ఈ కార్యక్రమంలో భజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికే రచ్చబండ: మేకపాటి



ఉదయగిరి మేజర్ న్యూస్.గ్రామాల్లో పట్టణంలోనెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రె డ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో నాగులుబావిధి శుద్ధ బావిది చాకలి పాలెం బోయ వీధి మునగల బావివీధి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వీదులో ప్రజలు పలు సమస్యలను మేకపాటి దృష్టికి తీసుకురావడంతో వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్మోహన్రెడ్డికే సాధ్యమని, " అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జరగనున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మోడీ రామాంజనేయులు మండల వైసీపీ కన్వీనర్ ఓబులరెడ్డి, నాయ కులు , అక్కి భాస్కరెడ్డి,, మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి అక్కులరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, మూర్తుజా హుసైన్ ఉప్పుటూరి శ్రీనివాసులు గడియాల్చి ఎసదని యం. ఏ సలీంయం ఏ రియాజ్ తిరుపతి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఉదయగిరిలో వైసీపీ కార్యాలయం ప్రారంభం



ఉదయగిరి మేజర్ న్యూస్.ఉదయగిరి పట్టణంలో వైసీపీ ప్రాంతీయ కార్యాలయాన్ని %మీూా% అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని పంచాయతీ బస్టాండ్ సమీపంలో నాయకులు, కార్యకర్తలు, వేద పండితులు మంత్రోచ్ఛరణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మోడీ రామాంజనేయులు మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి గానుగ పెంట శ్రీనివాస్ రెడ్డి ఎంపీటీసీ అంబటి భాస్కర్ రెడ్డి హక్కుల్ రెడ్డి గొల్లపల్లి తిరుపతి ముత్తుజా హుస్సేన్ గడియాల్జీ ఎసదని తదితరులు పాల్గొన్నారు

# రాపూరు రాజకీయం

రాపూరు మేజర్ న్యూస్ రాపూరికి రాజకీయాలలో ఒక ప్రత్యేక స్థానం ఉంది నాలుగైదు దశాబ్దాలుగా నియోజకవర్గంగా కొనసాగింది, 2009 లో నియోజకవర్గాల విభజనలో రాపూరు, సైదాపురం, కలవాయి వెంకటగిరి నియోజకవర్గంలో విలియం చేయడం జరిగింది అప్పుడు మొదటిసారి జరిగిన ఎన్నికల్లో టిడిపి తరఫున కురుగొండ్ల రామకృష్ణ విజయం సాధించారు, కాంగ్రెస్ పార్టీ తరఫున నేదురుమల్లి రాజ్యలక్ష్మి ఓడిపోయారు రెండవసారి 2014లో కూడా టిడిపి తరఫున కురుగొండ్ల రామకృష్ణ గారు విజయం సాధించారు 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి తరఫున ఆనం రామనారాయణ రెడ్డి గణ విజయం సాధించారు అప్పుడు వైఎస్సార్ సీపీకి రాపూరు మండలం నుండి పదివేల మెజార్టీ వచ్చింది ఈ విజయంలో చెన్ను బాలకృష్ణ రెడ్డి గారి కృషి చాలా ఉందనే చెప్పాలి జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో అన్ని స్థానాలు పోటీ లేకుండా ఏసేగ్రీవంగా గెలిచారు రాపూరు మండలం ఇరవై ఒక్క పంచాయతీలో 18 పంచాయతీలు ఏకాగ్రమైంది మిగిలిన మూడు పంచాయతీలు రెండు పంచాయతీలు వైఎస్ఆర్సిపి విజయం సాధించింది ఒక పంచాయతీ ఆదురుపల్లి మాత్రం టిడిపి ఖాతా లోకి పోయింది ఆ విధంగా ఎదురులేని విజయం విజయం సాధించింది వైసిపి రాష్ట్ర జిల్లా చరిత్రలో ఇది మొదటిసారి సెన్ను బాలకృష్ణారెడ్డి రాజకీయ విజయానికి ఇది ఒక నాంది తరువాత దురదృష్టవశాత్తు ఆయన మరణించడం వైఎస్ఆర్సిపి నుండి ఆనం రామనా రా యణ రెడ్డిని తొలగించడం నేదురు మల్లె రామకుమారెడ్డిని వెంకటగిరి ఇన్చార్జిగా నియమించడం చక చక జరిగిపోయాయి అప్పటివరకు స్తబ్దతగా ఉన్న పాప కన్ను వర్గీయులు రామ్ కుమార్ రెడ్డితో జతకట్టడంతో రాపూరు రాజకీయాలు ఒకసారిగా వేడెక్కాయి చెన్ను బాలకృష్ణారెడ్డి చెల్లెల భర్త అయినా మెట్టుకూర ధనంజయ రెడ్డి వైఎస్ఆర్సిపి నుండి వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఆశించారు చివరి వరకు నీకే అని చెప్పిన అధిష్టానం చివర్లో రాంకుమార్ రెడ్డిని ప్రకటించింది దీంతో మెట్టుకురు ధనంజయ రెడ్డి వైఎస్ఆర్సిపి నుండి రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ప్రకటించారు, తెలుగుదేశం పార్టీలో బీసీ సామాజిక వర్గానికి చెందిన బొలిగుల మస్తాన్ యాదవ్ టికెట్ ఆశించారు తెలుగుదేశం పార్టీ అధిష్టానం, కురుగొండ్ల రామకృష్ణ కుమార్తె ప్రముఖ పారిశ్రామికవేత్త గంగా ప్రసాద్ కోడలు లక్ష్మీ సాయి ప్రియ కు తెలుగుదేశం టికెట్ ఖరారు కావడంతో బొలిగుల మస్తాన్ యాదవ్ కురుగొండ్ల రామకృష్ణ గారు నేను చాలా కష్టపడ్డాం పార్టీ కోసం మా ఇద్దరు కు టికెట్ రాకపోవడం చాలా బాధగా ఉందని నా అభిప్రాయాన్ని బి ఫామ్ వచ్చిన తర్వాత ప్రకటిస్తానని చెప్పారు రాపూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి క్యాడర్ ఉంది కానీ బలమైన లీడర్లు లేకపోవడం కొంచెం కొరత నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వాళ్ల నాన్న జనార్దన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేశారు వాళ్ళ అమ్మ నేదురు మల్లి రాజ్యలక్ష్మి వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేశారు కానీ ఈయనకు పెద్ద ఫాలోయింగ్ లేదు ఆనం మోర్గేలను ముద్ర వేసి కొంతమందిని వేధింపులు గురి చేయడం జరిగింది నియోజకవర్గంలో అగ్ర నేతలు అందరూ ఈయనకువ్యతిరేకంగానే వ్యవహరిస్తున్నారు పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి దృష్టి కూడా తీసుకెళ్లారు ఈయనకు టికెట్ ఇస్తే మేము చేయమని కుండ బద్దలు కొట్టినట్టు చెప్పడం జరిగింది, వీరంతా మెట్టుకూరుకు అనుకూలంగానే వ్యవహరిస్తున్నారు మిగిలిన ఐదు నియోజకవర్గాల్లో బలమైన బంధు వర్గం ఉంది మొత్తం మీద రాపూరు మండలంలో మెట్టుకూరు ధనంజయ రెడ్డికి మెజార్టీ ఓట్లు పడే అవకాశం స్పష్టంగా కనబడు తున్నాయి



**నల్ల గల లక్ష్మయ్య ( సన్న కారు రైతు)** జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఎక్కడ అభివృద్ధి జరగలేదు గతంలో తెలుగుదేశం పార్టీకి రెండుసార్లు ఓట్లు వేసి గెలిపించాము ఈసారి స్వతంత్ర అభ్యర్థి మెట్టుకూరు ధనంజయ రెడ్డి గెలవాలని ఆయన అయితేనే వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని ఈ రైతు తన మనసులో మాట చెప్పారు



**ఎన్. రేణుక (వ్యవసాయకూలి )** వైస్సార్ సిపి పరిపాలనలో రాపూరు లో ఎటువంటి అభివృద్ధి జరగలేదు స్వతంత్ర అభ్యర్థి మెట్టుకూరు ధనంజయరెడ్డి కి ఒక ఇవ్వాలి అనుకుంట్టున్నా ము



**ఎం..పెంచలయ్య( ఆకలి వలస ) ఆటో డ్రైవర్** వెంకటగిరి నియోజకవర్గంలో చెన్ను కుటుంబానికి రాజకీయ వారసుడదా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మెట్టుకూరు ధనంజయ రెడ్డికే తన ఓటు వేస్తామని ఆయన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ఆయనతోనే వెంకటగిరి నియోజకవర్గం అభివృద్ధిని తన మనసులో మాట చెప్పారు



**మేక చిన్నయ్య రాపూరు ( సన్నకారు రైతు )** వైఎస్ఆర్సిపి పరిపాలనలో సంక్షేమ పథకాలన్నీ ప్రతి ఇంటికి అందుతున్నాయని నేదురు మల్లె రాంకుమార్ రెడ్డి ఒక ముఖ్యమంత్రి కొడుకు కాబట్టి రాంకుమార్ రెడ్డి గెలవాలని మేము కోరుకుంటున్నాం జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని మా ఆశ

# ప్యాచులకు కూడా నోచుకోని.. రైడ్ రహదారులు

### అద్వాన్నంతో దర్శనమిస్తున్న గుంతలు
### వాహన చోదకులకు తప్పని తిప్పలు
### పట్టించుకోని పాలకులు, అధికారులు





మర్రిపాడు మేజర్ న్యూస్: జిల్లా సరిహద్దు ప్రాంతమైన మర్రిపాడు మండలంలో రైడ్ రహదారులు అద్వాన్నంగా తయారయి దర్శనమిస్తున్నాయి. గత పది ఏళ్ల క్రితం వేసిన ఈ రహదారులు ప్యాచ్ పనులు కూడా నోచుకోకపోవడంతో మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడ్డాయి. ఈ రహదారుల్లో ప్రయాణించాలంటే వాహనచోదకులకు తిప్పలు తప్పడం లేదు. అప్పటినుంచి నేటి వరకు సామాన్యత పాలకులు గానీ అధికారులు గానీ పట్టించుకున్న పాపాలు పోలేదు. వివరాల్లోకెళ్తే... జిల్లా సరిహద్దు ప్రాంతమైన మర్రిపాడు మండలంలోని 2010 -11 సంవత్సరాల్లో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన పలు గ్రామాలను కలుపుతూ రైడ్ రహదారులను కోట్లాది రూపాయలు హెచ్చించి నిర్మించారు. అయితే ఆ రహదారులు నేడు అధ్వానంగా తయారై దర్శనమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రహదారులను నిర్మించినప్పటి నుండి నేటి వరకు ప్యాచ్ పనులు కూడా చేసిన దాఖలాలు లేవు. ఈ రైడ్ రహదారులు ప్రధానంగా మండల పరిధిలోని తిమ్మా నాయుడుపేట నుండి సింగన్నపల్లి మీదుగా నాగినేనిగుంట రహదారితో పాటుగా బద్వేలుకు వెళ్లే జాతీయ రహదారి నుండి చాబోలు, వెంకటాపురం, కంపసముద్రం మీదుగా కృష్ణాపురంకు వెళ్లే రహదారి, బ్రాహ్మణపల్లి నుండి కంపసముద్రంకు వెళ్లే రహదారి, బూదవాడ నుండి పెగళపాడు మీదుగా రాజులపాడు వరకు వెళ్లే రహదారి, ఉమ్మాయి పల్లె నుండి బద్వేలకు వెళ్లే జాతియరహదారి వరకు, కంద్రిక గ్రామం నుండి భీమవరంకు వెళ్లే రహదారి ఇలా మండలంలో ఇంకా కొన్ని గ్రామాలను కలిపే రైడ్ రహదారులు మరీ అధ్వానంగా తయారై దర్శనమిస్తున్నాయి. సంవత్సరాల తరబడి నుండి ఈ రహదారులు మరమ్మత్తులకు గురైనప్పటికీ కనీసం అధికారులు గానీ పాలకులు గాని పట్టించుకున్న పాపాన పోలేదు. మర్రిపాడు మండలం ఉదయగిరి నియోజకవర్గంలో ఉన్నప్పుడు ఈ రహదారి పనులు జరిగాయి. అప్పటి ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సొంత మండలం అయిన మర్రిపాడుకు ప్రత్యేక నిధులు కేటాయించి పలు గ్రామాలను కలుపుతూ ఈ రహదారులకు కోట్ల ఐదు రూపాయలు వెచ్చించి నిర్మించారు. అయితే అప్పుడు వేసిన రహదారులకు వ్యాచ్ పనులు కూడా నిధులు కేటాయించి వేయలేని పరిస్థితి నెలకొంది. ఆ గ్రామాలను కలుపుతూ రహదారులు వేసినప్పటికీ బస్సు సౌకర్యం కూడా లేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ద్విచక్ర వాహనాల్లోనూ ఆటోలోనూ ప్రయాణిస్తూ వస్తున్నారు. అంతేకాకుండా వ్యవసాయ పనులను నిమిత్తం ట్రాక్టర్లు కూడా తిరుగుతుంటాయి. అయితే ఆ రహదారులు అద్వాన్నంగా తయారవడంతో ఈ వాహనచోదకులు ఇబ్బందులు అంతా అంతా కావు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో అధికారులు పాలకులు ముఖం చాటేసిన రాబోయే రోజుల్లోనైనా ఈ రహదారులకు మోక్షం కలిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## వీర్లగుడిపాడును ఆత్మకూరుమండలంకు మార్చాలన్నది కంఠశోషేనా

### -వరదలసమయంలో గుర్తుకొచ్చే గ్రామం

### -ఎన్నికల వేళ గమనిస్తారా....

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** వరదలు సంభవించినా, భారీవర్షాలు కురిసినా, సోమశిల జలాశయం నుండి అధికనీటిని పెన్నానదికి విడుదల చేసినా ఆందోళనకు గురయ్యే గ్రామం, అందరికీ గుర్తుకు వచ్చే గ్రామం ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలం వీర్లగుడిపాడు. ఈగ్రామం సమీపంలోని ఆత్మకూరు మండలంలోకి మార్చాలన్న ఆగ్రామస్థుల కోరిక కంఠశోషగానే మిగిలింది. కేవలం ఐదారువందల జనాభా, 400మందో ఓటర్లు కలిగిన చిన్నగ్రామమైె అయినా ఇరువైపులా పెన్నా, బొగ్గేరు నదులు ఉండడంతో పుష్కలంగా సాగునీటి వసతి కలిగి పైర్లతో పచ్చదనం కళకళలాడుతూ కన్పిస్తుంటుంది. గతంలో వరి, కొబ్బరి, సపోటా, తమలపాకులు తదితర పంటలు అధికంగా ఉండేవి. కొంతకాలం క్రితం రొయ్యలు, చేపల గుంటలు కూడా అధికంగా తీసి కొనసాగించారు. క్రమీణా వాటిని కూడా తొలగించి వరిపైరు సాగుచేస్తున్నారు. తమలపాకుతోటలు పూర్తిగా లేకుండా పోయాయి. కొబ్బరిచెట్లు మాత్రం అధికంగా ఉన్నాయి. కాగా ఈగ్రామానికి సంబంధించి పలు సమస్యలు అనాదిగా ఉన్నా నాయకులు హామీలివ్వడమే తప్ప వాటిని గురించి పట్టించుకున్న దాఖలాలు లేనేలేవు. వీర్లగుడిపాడు ఆత్మకూరుకు ఐదారు కిలోమీటర్ల దూరంలో ఉండగా మధ్యలో బొగ్గేరు ఉంది. రాకపోకలు సాగించే అవకాశం లేదు. అదీగాక ఈ గ్రామం సంగం మండలంలో ఉంది. ఏ పనిబడినా మండల కేంద్రానికి వెళ్ళాలంటే ఆత్మకూరుమీదుగా 33కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంది. ఆత్మకూరు మండలంలో తమ గ్రామాన్ని చేర్చాలని, బొగ్గేరుపై వంతెన నిర్మిస్తే కేవలం ఐదు కిలోమీటర్లలో ఆత్మకూరు ఉన్నందున , తమ అవసరాలన్నింటికి ఆత్మకూరే అయినందున ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని గ్రామస్థులు అనాదిగా చెబుతుండగా ఎన్నికల సమయంలో మాత్రం నాయకులు అలకించడం, అనంతరం మరిచిపోవడం సాగుతోంది. పెన్నా, బొగ్గేరు నదుల మధ్య ఈ గ్రామం ఉండడంతో భారీ వర్షాలు కురిసినా, పైతట్టు ప్రాంతాల్లో వర్షాలు అధికమై సోమశిల జలాశయానికి నిండుగా చేరాక నీటిని పెన్నానదికి లక్షలాది క్యూసెక్కులు విడుదల చేస్తే నదీపరీవాహకంలో లోతట్టుగా ఉన్న వీర్లగుడిపాడు జలదిగ్గంధంకు గురికావడం, గ్రామంలోకి ఐదారు అడుగుల నీరు ప్రవేశించడం జరుగుతుంది. గ్రామంలో ఒకే ఒక కమ్యునిటిహాల్ ఉండగా అందరూ అక్కడే తలదాచుకొని కాలంగడుపుతుంటారు. అధికారులు ఈవలవైపు చేరి ఆహారపధార్థాలు పడవలద్వారా చేరవేస్తుంటారు. అయితే ఇంతటి ఆందోళనకరమైన పరిస్థితిలో ఈ గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలంటే సారవంతమైన నేలలు, పుష్కలమైన సాగునీరు, ఏడాదిపొడవునా పంటలు అంటూ గ్రామస్థులు తిరస్కరిస్తుంటారు. చిన్ని గ్రామమైనా పాడిపంటలతో గ్రామస్థులకు లాభసాటిమాత్రమే కాకుండా రవాణాదారులకు, వాహనాలకు, విద్యుత్‌చార్జీలు రూపేణా అధికంగా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. కూలీలకు నిత్యం ఉపాధి ఉంటుంది. అలాంటి గ్రామం పలు సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిసారించి ఆత్మకూరు మండలంలో చేర్చడం, బొగ్గేరుపై వంతెన నిర్మించడం, వరదల దృష్ట్యా ఒక పక్కా పునరావాసకేంద్రం నిర్మించడం తదితర చర్యలు తీసుకోవడం లేదని అందరూ వాపోతున్నారు. ఈ గ్రామాన్ని అందుబాటులో ఉన్న ఆత్మకూరుకు మార్పించాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

## వ్యక్తిపై హత్యాయత్నం

### - కేసు నమోదు చేసిన సీఐ సుబ్బరాజు

**నెల్లూరు క్రైమ్( మేజర్ న్యూస్ )**ఇద్దరు స్నేహితుల మధ్య మాట మాట పెరిగి వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన ఘటన శనివారం అర్ధరాత్రి చోటు చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి . నెల్లూరు నగరంలోని కోటమిట్ట కు చెందిన మసూద్, బర్కాస్ కు చెందిన సుహేల్ అనే ఇద్దరు స్నేహితులు. అయితే శనివారం అర్ధరాత్రి రంగనాయకులపేట గొల్ల వీధి వద్ద ఇద్దరి మధ్య ఫోన్లో మాట మాట పెరిగింది. ఈ క్రమంలో క్షణికావేసానికి గురైన సుహేల్ , మరి కొంతమంది మసూద్ పై దాడికి పాల్పడి హత్యాయత్నానికి ప్రయత్నించారు. సమాచారం అందుకున్న సంతపేట సిఐ సుబ్బరాజు తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి తీవ్ర రక్తం తో ఉన్న మసూద్ ను చికిత్స నిమిత్తం జిజిహెచ్ కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు.

# అధికారాలు లేని ఉత్సవ విగ్రహాలు

### -జెడ్పిటిసి, ఎంపిటిసి పదవులు

### -అధికారాలిస్తారా పాలకులు

### -ఎన్నికలవేళ గమనిస్తారా అభ్యర్థులు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో హోరాహోరీ పోటీలు పడి సాధించుకునే జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యత్వ పదవులు ఎలాంటి అధికారాలు లేని ఉత్సవ విగ్రహాల్లాగా కొనసాగుతున్నాయి. గతంలో పలుదపాలుగా జెడ్పిటిసి,ఎంపిటిసి సభ్యులకు అధికారాలివ్వాలని, ప్రత్యేక నిధులివ్వాలని తమ యూనియన్‌ద్వారా పోరాటాలు కూడా చేశారు. అయినా ఫలించలేదు. అయితే ఎన్నికల సమయంలో మాత్రం నాయకులు ఎగబడి మరీ పార్టీల టిక్కెట్లు పొంది వ్యయప్రయాసలతో పోటీలు చేస్తుంటారు. గతంలో ఎన్నికైన వారి పదవీగడువు 2019లో ముగియగా గత ఏడాది ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడం, కోవిడ్19 కారణంగా ఈ ఎన్నికలు వాయిదా పడడం తెల్సిందే. మళ్ళీ ఎన్నికలు త్వరలో జరపాలని ఎన్నికల కమీషన్, ఇపుడిపుడే వద్దు అని రాష్ట్ర ప్రభుత్వం బావిస్తున్న పరిస్థితి కాగా కోర్టులో ఈవిషయమై ఫిర్యాదులు చేయడం, వాదోపవాదాల అనంతరం మార్చిలో ఎట్టకేలకు ప్రాదేశికాల ఎన్నికలు జరిగాయి, కోర్టు ఆదేశాలతో ఆగిన ఓట్లలెక్కింపు ఆగగా మరో రెండునెలల అనంతరం నిర్వహించారు.. కాగా జెడ్పిటిసి సభ్యులు మండల స్థాయిలో ఓటర్లచే ఎన్నుకోబడడం వారిలో ఒకరిని జెడ్పి చైర్మెన్‌గా ఎన్నుకోవడం, అనంతరం జెడ్పిచైర్మెన్ అధికారాలు చెలాయిస్తుండగా మిగతా సభ్యులు మాత్రం ఎలాంటి అధికారాలు, ప్రత్యేక నిధులు లేకుండా ఐదేళ్ళపాటు కొనసాగుతుండడం, అలాగే ఎంపిటిసి మెంబర్లుగా ఎన్నికయ్యేవారిలో ఒకరు మండలాధ్యక్ష పదవికి ఎన్నిక కావడం, మిగతావారు మాత్రం ఐదేళ్ళు ఉత్సవ విగ్రహాల్లాగా రెండు నెలలకొకదపా జరిగే సమావేశాలకు పరిమితమవుతూ ఐదేళ్ళు కొనసాగడం తెల్సిందే. అయితే గత నాలుగు ఎన్నికల నుండి ఈ వ్యవస్థను మార్చి పాత విధానం మార్చాలని కోరుతూనే ఉన్నా ఆనిర్ణయం కేంద్రస్థాయిలో జరగాలంటూ యధావిధిగా కొనసాగిస్తున్నారు. సరే ప్రజలచేత ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకోబడే జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులకు అధికారాలు, స్వంతంగా చిన్నపాటి ప్రజాసమస్యలు తీర్చగలిగేలా ప్రత్యేక నిధులు కేటాయింపు చేయాలని కూడా గతంలో పలు దపాలు ఆయా ప్రతినిధులు కోరినా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. సర్పంచ్‌లుగా ఎన్నికయ్యేవారికి తగిన అధికారాలున్నా మండలపరిషత్‌లో సాధారణ సభ్యులే తప్ప ఓటుహక్కు కలిగిన సభ్యులు కాకపోవడం గమనార్హం. 1985లో నూతన మండలిక విధానం అమలులోకి వచ్చిన సమయంలో మండలాధ్యక్షుడు, జిల్లాపరిషత్ చైర్మెన్‌లను ఓటర్లు నేరుగా ఎన్నికునే పరిస్థితి ఉండేది. అప్పట్లో మండలంలో సర్పంచ్‌లు, జెడ్పిలో ఎంపిపిలు సభ్యులుగా ఉండేవారు. 2001నుండి ఈ వ్యవస్థలో మార్పు వచ్చింది. నాటినుండి జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులుగా వ్యయప్రయాసలతో పోటీలో గెలుపొంది పదవులు పొందుతుండగా ఎంపిపి, చైర్మెన్‌ల ఎన్నికల వరకు వారికి విలువ ఉండడం, అవసరమైన శిబిరాలకు తరలించడం, ఎన్నికయ్యాక మరుక్షణం నుండి ఇక వారికి కనీస గుర్తింపు కూడే లేకపోతుండడం అందరూ చూస్తుండేదే అయినా మిగతా సమయాల్లో ఏం పదవులులే అని పెదవి విరిచేవారు ఎన్నికలు వచ్చేసరికి పోటీలకు సిద్ధమవుతుండడం చూస్తూనే ఉన్నారు. కాకపోతే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం వారి ఓటుకు విలువ ఉండడం, శిబిరాలకు తరలించడం, ఆసమయంలో వారికి అన్నిరకాల ప్రయోజనాలు, సౌకర్యాలు కల్పిస్తుండడం జరుగుతోంది. 1985కు మందు పంచాయతీసమితిల వ్యవస్థ ఉండేది. నెల్లూరు జిల్లాలో ఉదయగిరి, ఆత్మకూరు,వింజమూరు,బుచ్చిరెడ్డిపాళెం, కోవూరు, కావలి, అల్లూరు, ఇందుకూరుపేట, వెంకటాచలం, గూడూరు, నాయుడుపేట, సూళ్ళూరుపేట, వెంకటగిరి, పొదలకూరు, రాపూరు పంచాయతీ సమితులు ఉండేవి. మాండలిక విధానం అమలులోకి వచ్చాక 46మండలాలుగా ఏర్పాటు చేశారు. ఆయా మండలాల్లో నేరుగా మండలాధ్యక్షుడుని, జిల్లాలోని ఓటర్లందరూ జెడ్పి చైర్మెన్‌ను ఎన్నుకునే విధానం అమలులో ఉండేది. తదుపరి 2001లో నూతన జెడ్పిటిసి, ఎంపిటిసిల వ్యవస్థ ఆరంభమైంది. ఈవిధానం పాలనాసౌలభ్యమని ప్రభుత్వం భావించిందని చెబుతారు. కానీ ఎంపిపి, జెడ్పి చైర్మెన్‌ల ఎన్నికల సమయంలో వారిని అనుకూలంగా కాపాడుకోవడం చైర్మెన్ అభ్యర్థులకు, లేదా ఆయా పార్టీలకు తలనొప్పిగా, అధిక వ్యయప్రయాసలతో కూడుకున్నదిగా ఉంటోంది. అదీగాక అవిశ్వాసతీర్మానాల ద్వారా ఎంపిపి, జెడ్పి చైర్మెన్‌లను దించేందుకు అవకాశం ఉంటుంది. అదికూడా ఒక తలనొప్పిగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతుంటారు. ప్రభుత్వం ఈ అవస్థలను గుర్తించి వ్యవస్థను మార్చాలని , లేదా ఇదే విధానం కొనసాగిస్తే జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులకు తగిన గుర్తింపు, కొన్ని అధికారాలు, ప్రత్యేక నిధులు కేటాయించాలని, మండల సర్వసభ్యసమావేశాల్లో వేదికపై సీటు కేటాయించాలని పలువురు కోరుతున్నారు. మరి రాష్ట్రంలోని అధికారపార్టీకే అన్నీ స్థానాలు లభించాయని, వారైనా తగిన అధికారాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు. స్థానిక సంస్థల్లో కేవలం సర్పంచ్‌లకేకాకుండా మిగతావారికి కూడా తగిన ప్రాధాన్యత ఇస్తుందేమో చూడాల్సి ఉంది.

# ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ర్యాలీ.

**బోగోలు మేజర్ న్యూస్:-** బోగోలు మండలం కోవూరుపల్లి పీ హెచ్ సీ పరిధిలో క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.క్షయ వ్యాధి లక్షణాలు:కొద్ది నెలల తేడాలో అకస్మాత్తుగా బరువు తగ్గిపోవడం, రాత్రి పూట స్వల్పస్థాయిలో జ్వరం రావడం, జ్వరం వచ్చినప్పుడు బాగా చెమట పట్టడం, నెలల తరబడి తగ్గని దగ్గు వంటివి ముఖ్యమైన రోగలక్షణాలు.క్షయ జబ్బు ఉన్నవారు దగ్గినా, తుమ్మినా లేదా ఉమ్మినా, గాలి ద్వారా వేరే వారికి వ్యాప్తి చెందుతుంది.క్షయవ్యాధి వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు:చేతులను శుభ్రంగా, తరచుగా కడగాలి.దగ్గినప్పుడు మోచేయి నోటిని రుమాలతో కప్పడం.వ్యాధి ఉన్న వ్యక్తులతో సన్నిహిత సంబంధాలకు దూరంగా ఉండటం.వ్యాధి కి వైద్యుడు సూచించిన మందులన్నింటినీ సరిగ్గా తీసుకోవడం.క్షయ (టిబి) వ్యాప్తిని ఆపడానికి అత్యంత ముఖ్యమైన చర్యలు సరైన వెలుతురు (వెంటిలేషన్) కలిగి ఉండటం, వ్యక్తిగత రక్షణ పరికరాలను ఉపయోగించడం. ఈ కార్యక్రమంలో కోవూరు పల్లి



మెడికల్ ఆఫీసర్ జీహారిక, సూపర్వైజర్ సులోచన, ఎఫ్ ఎస్ మేరీ, పీహెచ్సీ సిబ్బంది, ఏ ఎన్ఎం లు, పాఠశాల పిల్లలు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో కాంగ్రెస్ టిక్కెట్‌రేసులో ఆరుమంది







**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ఆత్మకూరునియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసేందుకు ఆరుమంది దరఖాస్తు చేసుకొని టిక్కెట్ రేసులో ఉన్నారని తెలుస్తోంది. వారు దరఖాస్తులు చేసుకోగా అధిష్టాన పరిశీలిస్తుందని చెబుతున్నారు. అనాదిగా కాంగ్రెస్‌లో ఉంటున్న సీనియర్ నాయకుడు, పిసిసి ప్రధానకార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చేవూరు శ్రీధర్‌రెడ్డి ఈదపా ఆత్మకూరు కాంగ్రెస్ టిక్కెట్‌కు దరఖాస్తుచేయడంతోపాటు నెల్లూరు పార్లమెంటు టిక్కెట్ కోసం కూడా దరఖాస్తు చేశారని చెబుతున్నారు. ఆయన 2019 ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేయగా 1300ఓట్లు లభించాయి. కాగా 2022లో ఆత్మకూరు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో ముస్లింలీగ్ తరపున పోటీచేసిన షేక్ మైనుద్దీన్ కూడా ఈదపా కాంగ్రెస్ టిక్కెట్‌కోసం దరఖాస్తు చేశారని తెలిసింది. ఆయనకు ఉప ఎన్నికల్లో 935ఓట్లు లభించాయి. కాగా మర్రిపాడు మండలం కేతిగుంట సర్పంచ్, యువనేత నాగేళ్ళ హరితేజ రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసేందుకు దరఖాస్తు చేశారని చెబుతున్నారు. అనంతసాగరం మండలంలో మండల కాంగ్రెస్‌గా పనిచేసిన వేము హరిబాబు, ఏఎస్‌పేట మండల కాంగ్రెస్‌నేత ఖాజారహమతుల్లా, మరో నాయకుడు షబ్బీర్‌లు కూడా కాంగ్రెస్ టిక్కెట్ కోసం దరఖాస్తులు చేశారని చెబుతున్నారు. మరి అధిష్టానం పరిశీలించిన ఎవరిని అభ్యర్థిగా ఖరారు చేస్తుందో చూడాల్సి ఉంది.

## టిడిపి నాయకులు ప్రచారం'



**దుత్తలూరు మేజర్ న్యూస్.** టీడీపీ అధికారంలోకి వస్తేనే నెల్లూరు జిల్లా దుత్తలూరులో పూర్తిస్థాయి అభివృద్ధి జరుగుతుందని మాజీ జెడ్పిటిసి చీదర్ల మల్లికార్జున అన్నారు. ఆదివారం మండలంలోని దుత్తలూరు ప్రాంతాల్లో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వివరించారు. ఉదయగిరి ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం మహొూత్సవం.



**బోగోలు మేజర్ న్యూస్:-** బోగోలు మండలం కొండ బిట్రగుంటలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహొూత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణ మంగళ వాయిద్యాల నడుమ వందలాది భక్తుల మధ్య స్వామి వారి కళ్యాణ మహొూత్సవం వైభవంగా జరిగింది. కళ్యాణ మహొూత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుండి భారీగా దేవస్థానానికి భక్తులు విచ్చేశారు. కనీవిని ఎరుగని రీతిలో స్వామివారి కల్యాణ మహొూత్సవం జరిగింది. గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. మా కోర్కెలను తీర్చు శ్రీనివాసుడా అంటూ భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## ఎన్,ఎస్,ఎస్ విద్యార్థుల స్పెషల్ క్యాంపు ముగింపు.



**బోగోలు మేజర్ న్యూస్:-** బోగోలు మండలం కడనూతుల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్,ఎస్,ఎస్ విద్యార్థినీ విద్యార్థులు గౌరవరం గ్రామంలో స్పెషల్ క్యాంప్ లో భాగంగా ఏడవ రోజు ట్రీ ప్లాంటేషన్ (మొక్కలు నాటే కార్యక్రమం) కార్యక్రమం చేపట్టినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ ఏడవ రోజు స్పెషల్ క్యాంపులో భాగంగా ముగింపు రోజు మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. చెట్లు పెంచడం ద్వారా మానవాళికి కలుగు ప్రయోజనాలు పర్యావరణ లో ఏర్పడు తేడాలను కాపాడుతుందని ఇంకా ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ కిరణ్ కుమార్, ఎన్,ఎస్,ఎస్ విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు కుటుంబాల చేరిక

### - మాజీ ఎమ్మెల్యే వంటేరు సమక్షంలో

### టీడీపీలో చేరిన 150 మంది



**నెల్లూరు (మేజర్ న్యూస్)** టీడీపీ-జనసేన-బీజేపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీ లోకి చేరికలు ప్రారంభం అయ్యాయి. కావలి మాజీ శాసన సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రాహ్మణ కాక పంచాయతీ లోని 9వ మైలు, అంబేద్కర్ కాలనీ, జువ్వి చెట్టు పాలెం, బ్రాహ్మణక్రాక అగ్రహారం , బ్రాహ్మణ క్రాక నుండి సుమారు 150 మంది వైసిపి కార్యకర్తలు ఆదివారం నెల్లూరులో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ వేమిరెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కావలి, ఉదయగిరి నియోజకవర్గాల నుండి ఇక ప్రతి రోజు చేరికలు ఉంటాయని వంటేరు వేణుగోపాల్ గారు స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తప్పకుండా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. వేమిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అన్న నినాదాలతో వి.పి.ఆర్ నివాసం ప్రతిధ్వనించింది.

# ప్రశాంతమ్మకు మద్దతుగా ముస్లిం, మైనార్టీ నాయకుల ప్రార్థనలు

**నెల్లూరు ( మేజర్ న్యూస్)** టిడిపి మైనారిటీ నేత షేక్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో ఇందుకూరుపేట నుంచి దాదాపు రెండొందల మంది ముస్లిం, మైనారిటీ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు కోవూరు నియోజకవర్గం టిడిపి- జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు , శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె గెలుపు కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. అధికార పార్టీ ఒత్తిళ్లు ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంతమ్మ విజయం కోసం కృషి చేస్తామన్నారు. కోవూరు నియోజకవర్గం నుంచి తొలి మహిళా శాసనసభ్యులుగా విజయం సాధించి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చరిత్ర సృష్టించాలని ఆకాంక్షించారు.



# ర్యాలీలో వాలంటీర్లు

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని జొన్నవాడ గ్రామం నుంచి పంచేడు వరకు శనివారం జరిగిన ర్యాలీలో జొన్నవాడ గ్రామ వాలంటీర్లు 6 మంది పాల్గొన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చి ఎన్నికల నిబంధనలు అమలు అవుతున్న సమయంలో జొన్నవాడకు చెందిన వాలంటీర్లు శిరీష స్పందన, విజిత, అనూహ్య, జగదీష్, పురుషోత్తం లు వైఎస్ఆర్సిపి లో ర్యాలీలో పాల్గొనడం జరిగింది. దీనిపై తెలుగుదేశం పార్టీ నాయకులు బుచ్చిరెడ్డిపాలెం మండల పరిషత్ అధికారిని రాజ్యలక్ష్మి కి ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకుంటామని ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా రాజకీయ పార్టీల ప్రచారాల్లో ర్యాలీలో సభల్లో వాలంటీర్లు పాల్గొంటే చర్యలు తప్పని ఎంపీడీవో హెచ్చరించారు.



# కామాక్షితాయి సేవలో వేమిరెడ్డి దంపతులు

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి ఆలయంలో అమ్మవార్లను ఆదివారం వేమిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి లో ఆదివారం ఉదయం జొన్నవాడకు వచ్చారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో లక్ష్మీ గణపతి, మల్లికార్జున స్వామి, నాగేంద్ర స్వామి, వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కామాక్షితాయిలకు ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం దేవస్థానం పూజారులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారు మనోధైర్యం ఇచ్చి దేనికి చెల్లించకుండా తమ పార్టీకి విజయం వచ్చేలా అమ్మవారిని మనస్ఫూర్తిగా వేడుకున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలుత కామాక్షిస్తాయిని దర్శించుకుని ప్రచారంకు శ్రీకారం చుట్టామని తెలిపారు



కామాక్షితాయి, దైవం దైవ బలంకు ప్రజాబలం తోడై విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పట్టాభిరామరెడ్డి ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి సురా శ్రీనివాసులు రెడ్డి పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు బత్తల హరికృష్ణ ఎం.వి శేషయ్య నెల్లూరు ప్రభాకర్ రెడ్డి పురుషోత్తం కళ్యాణ్ పులిని హరినాథ్ ,ఒదికట్టు పెంచలయ్య సర్పంచ్ పెంచలయ్య, ముంగర సుధాకర్ ,,ఉమామహేశ్వరరావు, శ్రీశైలం శ్రీధర్ ,గద్ది నరసింహారావు సింగిరి ప్రసాద్ ,సింగిరి పవన్ కళ్యాణ్, వెంకటేశ్వర్లు, కొత్తపట్నం వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# అల్లిమడుగు వైసీపీ వార్డు మెంబర్ టీడీపీ లో చేరిక .

**బోగోలు మేజర్ న్యూస్:-** బోగోలు మండలం అల్లిమడుగు పంచాయితి ఒకటో వార్డు వైసిపి మెంబర్ కాకాని రమేష్ వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కావలి టిడిపి - జనసేన - బిజెపి ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ



కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని కవ్యా క్రిష్ణారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్ సుదీర్, పైడి హర్ష, రావినూతల రాము,అల్లిమడుగు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి ని అగౌరపరుస్తున్నారు

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్'-** శ్రీ శక్తిని అగౌరపరుస్తున్నారంటూ అటువంటి వారికి స్త్రీల శక్తి ఏమిటో తెలిపే రోజులు ముందు ఉన్నాయని కోవూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జూగుంట స్నేహలత హెచ్చరించారు. జొన్నవాడలో ఆదివారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరాల మహిళ అభ్యర్థిగా ఎంపిక చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో తన భర్త జూగుంట పురుషోత్తం నామినేషన్ తెలుగుదేశం పార్టీ తరపున వేసేందుకు అడ్డుపడిన పోలింగ్ రోజు అసహ్యంగా తిట్టిన తాను బయటకు వచ్చి మాట్లాడలేదని తెలిపారు. ప్రస్తుతం కోవూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ని ఉద్దేశించి మాట్లాడడంతో బయటకు వచ్చి మాట్లాడుతున్నట్లు తెలిపారు. మహిళలను గౌరవించడం నేర్చుకోవాలని అగౌరపరిస్తే మట్టి కొట్టుకొని పో.తారని విమర్శించారు. దానిని మహిళలను అగౌరపరిచేవారు హెచ్చరికగా తీసుకున్న విజ్ఞప్తిగా తీసుకున్న పర్వాలేదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ నేతలు దంపతులను అసభ్య పదజాలంతో మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ఆధ్యాత్మిక పనులు, మంచినీటి దాతగా చేస్తున్న పనులు ప్రజలు చూస్తున్నారని తెలిపారు. పోటీ చేసిన అభ్యర్థి తాను చేసిన అభ్యర్థి చెప్పుకోవాలని మహిళా అభ్యర్థిని దూషించడం రాజకీయం మంచిది



కాదన్నారు. మహిళల పట్ల నీవు చేస్తున్న భాషను ప్రజలు గమనిస్తున్నారని ఎన్నికల్లో తమ సత్తా చూపుతామని తెలిపారు. ఒకప్పుడు వేమిరెడ్డి తన అన్నాన్ని చెప్పుకొని ఇప్పుడు మరో విధంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు . నిన్ను విమర్శిస్తుంది నీ తోడబుట్టిన తమ్ముడు మాత్రమేనని ప్రసన్న కుమార్ రెడ్డి గుర్తుంచుకోవాలని తెలిపారు. జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలే మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రసన్న కుమార్ రెడ్డి దేవస్థానం దాతలపై కేసులు పెట్టించారని తెలిపారు. ఈ సమావేశంలో జూగుంట పురుషోత్తం జోగుంట కళ్యాణ్ బత్తల హరికృష్ణ దుగ్గిశెట్టి హరినాథ్ తాళ్ల స్వామి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విస్తృతంగా ఓటరు చైతన్య అవగాహన కార్యక్రమాలు

**- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం**

**- ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ శాతం పెంచడమే ప్రధాన లక్ష్యం**



**నెల్లూరు, (మేజర్ న్యూస్)** ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా వినియోగించుకోవడమే ప్రధాన లక్ష్యంగా జిల్లాలో సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ మరియు ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ కమిటీ విస్తృతంగా ఓటరు చైతన్య కార్యక్రమాలను చేపడుతోంది. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో గతానికంటే ఓటింగ్ శాతాన్ని పెంచడం, ఓటర్లందరూ ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా, స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో చైతన్యం నింపడమే లక్ష్యంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శ్రీ ఎం హరి నారాయణన్ పర్యవేక్షణలో స్వీప్ బృందాలు ఓటరు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నాయి. జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, పిడి డిఆర్డిఏ సాంబశివారెడ్డి కన్వీనర్ గా, నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి నోడల్ అధికారిగా, వివిధ శాఖల అధికారులు మెంబర్లుగా జిల్లాలో ఓటరు చైతన్య అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక స్వీప్ నోడల్ అధికారిగా ఎంఈఓ/డిఈ, ఇద్దరు ఏపీఎంలు, 8 మంది నోడల్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. వీరికి ఇప్పటికే శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్స్, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ లెవెల్ క్లబ్స్ ను ఏర్పాటుచేసి, యూత్ ఓటర్లు, సీనియర్ సిటిజెన్లు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను భాగస్వామ్యం చేస్తూ ఓటర్ అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడమే ఈ క్లబ్బుల ప్రధాన ఉద్దేశం. జిల్లాలో 2282 ఈ ఎల్ సి, 4790 బూత్ లెవెల్ క్లబ్బులను, 532 క్యాంపస్ అంబాసిడర్లను నియమించారు.

**సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం**


ఓటు గొప్పతనం, వినియోగించుకోవలసిన ఆవశ్యకతను తెలుపుతూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నారు. ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ మొదలైన సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ఓటర్లను చైతన్యపరిచే కార్యక్రమాలను చేపడుతున్నారు. క్యూఆర్ కోడ్ డిస్ప్లే చేస్తూ, దాన్ని స్కాన్ చేయగానే ఓటరు చైతన్య కార్యక్రమాలు ప్రసారమయ్యేలా రూపొందించారు. పోలింగ్ తేదీ మే 13 తప్పకుండా గుర్తుంచుకోవాలని, మన అభ్యర్థి గురించి తెలుసుకోవాలని పోస్టులు తరచూ పెడుతూ ఓటర్లను చైతన్య పరుస్తున్నారు. జిల్లాలో ప్రముఖ వెయిట్ లిఫ్టర్ కే తులసి, సామాజిక కార్యకర్త అరుణకుమారి, ఇంటర్నేషనల్ కబడ్డీ ప్లేయర్ మహేష్ బాబును జిల్లా ఐకాన్లుగా గుర్తించి, వారి ద్వారా ఓటు విలువను తెలుపుతూ వీడియో సందేశాలను ప్రసార మాధ్యమాల్లో ప్రసారం చేస్తున్నారు.

**ఓటింగ్ శాతం పెంచడమే ప్రధాన లక్ష్యం : కలెక్టర్**

జిల్లాలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో 79.77 శాతం పోలింగ్ నమోదయిందని, ఈ పోలింగ్ శాతాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా జిల్లాలో ఓటరు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు కలెక్టర్ హరి నారాయణన్ తెలిపారు. తక్కువ పోలింగ్ శాతం నమోదైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఓటింగ్ శాతం పెరిగేలా, ఆ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ ఫెసిలిటీ సెంటర్ ను ఏర్పాటుచేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఈవీఎంలపై అవగాహన కల్పించామని, పోస్టర్లు, కరపత్రాల ద్వారా ఓటు వినియోగం, ప్రాధాన్యతపై ముమ్మరంగా ప్రచారం చేపడుతున్నట్లు కలెక్టర్ చెప్పారు. దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తున్నాం : డి ఆర్ డి ఏ పిడి సాంబశివారెడ్డిఓటింగ్ శాతం పెంచేందుకు 100 శాతం ఓటరు స్లిప్పులను డోర్ టు డోర్ అందించేలా చర్యలు చేపట్టనున్నట్లు డి ఆర్ డి ఏ పి డి సాంబశివారెడ్డి చెప్పారు. ఓటర్లకు వందనం పేరుతో ఉద్యోగరీత్యా దూర ప్రాంతాల్లో ఉన్న వలస ఓటర్లకు కూడా ఫోన్ ద్వారా వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో కూడా తెలియజేసేలా సమాచారం అందించి, ఓటు హక్కు తప్పకుండా వినియోగించుకోవాలని కోరనున్నట్లు చెప్పారు. జనసంచార ప్రదేశాల్లో కియోస్కోలను ఏర్పాటుచేసి ఏపీ కార్డు నెంబర్ ఆధారంగా తమ ఓటు ఎక్కడ ఉందో తెలుసుకుని సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. జిల్లావ్యాప్తంగా బైక్ ర్యాలీలు, పోస్టర్ క్యాంపెయిన్, మానవ హారాలు ఏర్పాటుచేసి ఓటు హక్కుపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. నెల్లూరు నగరంలో ఎంజి మాల్ లో సెల్ఫీ బూత్ కూడా ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. క్లాప్ వాహనాలు, రేషన్ బియ్యం పంపిణీ వాహనాల ద్వారా ఆడియో క్లిప్పులను ప్రసారం చేస్తూ పోలింగ్ తేదీ, ఓటు ప్రాధాన్యత, వినియోగించుకోవలసిన ఆవశ్యకతపై మరింత అవగాహన కల్పిస్తున్నట్లు పీడీ వివరించారు.

# రాపూరు లో కేంద్ర బలగాల కవాతు

**రాపూరు మేజర్ న్యూస్ :-** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాపూరు మండలం లోని వివాదపద మైన గ్రామాలలో కేంద్ర పోలీస్ బలగాల కవాతు నిర్వహించాయి. రాపూరు మండలంలోని గోనుపల్లి, తెగ చర్ల, పంగిలి, గిలకపాడు, తుమాయ్ రోడ్డు, రాపూరు పట్టణంలో అలాగే గ్రామ ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును స్వేచ్ఛగా ఎటువంటి



ఇబ్బందులు లేకుండా మీ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మీకు మేము అండగా ఉన్నామని కేంద్ర కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోరాపూరు సీఐ సుబ్రహ్మణ్యం, రాపూరు ఎస్సై మాల్యాద్రి, డ్యామ్ ఎస్ ఐ కిషోర్ కేంద్ర బలగాలతో పాల్గొన్నారు.

## మేకపాటి విజయ సంకల్పయాత్రని జయప్రదం చేయండి

## మండల వైసీపీ కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి



**జలదంకి, మార్చి 24 మేజర్ న్యూస్** నేడు జలదంకి మండలంలో జరగనున్న ఉదయగిరి వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయ సంకల్పయాత్రని జయప్రదం చేయాలని జలదంకి మండల వైసీపీ కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మాలకొండ రెడ్డి మాట్లాడుతు మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజయ సంకల్ప యాత్ర సోమవారం సాయంత్రం 5. గంటలకు చింతలపాలెం గ్రామం, 6గంటలకు గట్టుపల్లి గ్రామం, 8గంటలకు కరుకోరివారి పాలెం గ్రామలలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు, సచివాలయం కన్వీనర్లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే వంటేరు ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన వైసిపి నేతలు



**జలదంకి మార్చి 24 మేజర్ న్యూస్**కావలి మాజీ శాసన సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జలదంకి మండలానికి చెందిన పలువురి నేతలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. బ్రాహ్మణ కాక పంచాయతీ లోని 9వ మైలు, అంబేద్కర్ కాలనీ, జువ్వి చెట్టు పాలెం, బ్రాహ్మణక్రాక అగ్రహారం , బ్రాహ్మణ క్రాక నుండి సుమారు 150 మంది వైసిపి కార్యకర్తలను టిడిపి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వారి చేత తెలుగుదేశం పార్టీ కండువాలను కప్పించి పార్టీలోకి చేర్పించారు. ఈ సందర్భంగా వంటేరు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ఎంపీ తోపాటు అన్ని ఎమ్మెల్యే స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటుందని తెలిపారు. చేరికలు ఆరంభం మాత్రమేనని త్వరలో మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలమూరి వెంకటేశ్వర్ రెడ్డి, గొట్టిగుండాల మహదేవరెడ్డి, వల్లపు ఏడుకొండలు, గంగపట్ల మాలకొండయ్య, బ్రాహ్మణకాక పంచాయతీలోని పలువురి నేతలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశం



**ఉదయగిరి మేజర్ న్యూస్.**నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలంలోని కొండాయపాలెం పంచాయతీ గంగిరెడ్డిపల్లిలో ఆదివారం ఏపీ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి హాజరయ్యారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కులు కాపాడుతూ ముందుకు వెళ్తున్న ఫోరం సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీ, అధికార ప్రతినిధి పదవికి హయత్ బాబా రాజీనామా

**- నెల్లూరు రూరల్ లో టీడీపీ షాక్**

**- భారీగా ముస్లిం మైనార్టీ నాయకులు వైసీపీలో చేరిక**

**నెల్లూరు, (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతిరోజు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వం బలపరుస్తూ వైసిపి గూటికి అన్ని వర్గాల ప్రజలు చేరుతున్నారు. ఆదివారం సాయంత్రం నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయం వందలాదిమంది ముస్లిం సోదరులతో కిక్కిరిసిపోయింది. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు షేక్ హయత్ భాష( బాబా) టిడిపికి రాజీనామా చేసి నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు. షేక్ హయత్ బాబా తో పాటుగా ఆయన మిత్రబృందం వందలాదిమంది వైసీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా హాయత్ బాబా మాట్లాడుతూ ముస్లింలకు తీవ్ర ద్రోహం చేసిన పార్టీ ఏదైనా ఉందంటే ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమేనని, ఆ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నక్కజిత్తులమారి వేషాలు వేస్తున్నారని అటువంటి మోసగాళ్ల మాటలు ముస్లిం సోదరులు ఎవరు కూడా నమ్మవద్దని, ఆ పార్టీకి ఓటు వేయవద్దనిలి విజ్ఞప్తి చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డినిలి అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కానుక అందిస్తామని హయత్ బాబా పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం పథకాలకు ఆకర్షితులై తనమీద నమ్మకంతో స్వచ్ఛందంగా పార్టీలో చేరిన రాష్ట్ర మైనారిటీ నేత షేక్ హయత్ బాబాను, ఆయన మిత్రబృందాన్ని మనస్ఫూర్తిగా వైఎస్ఆర్సిపిలోకి ఆహ్వానిస్తున్నానని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. తన సొంత సోదరులతో సమానంగా పార్టీలో చేరిన ప్రతి ముస్లిం సోదరులకు అన్నివిధాల సహాయ సహకారాలు మనస్ఫూర్తిగా అందిస్తానని రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు.



**ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు**

ముస్లిం సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు ు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలపవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో ఏర్పాటుచేసిన రంజాన్ ఇఫ్తార్ విందు సందర్భంగా ముస్లిం సోదరులందరూ పవిత్ర ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, వైవీ రామిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, షేక్ ఖలీల్, పఠాన్ అస్లాం ఖాన్, నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించిన ముస్లిం సోదరులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖపట్నం మాదక ద్రవ్యాల వ్యవహారంలో చంద్రబాబు సన్నిహిత వర్గం

**..డ్రగ్స్ వ్యవహారంలో సంబంధం ఉన్నవారంతా చంద్రబాబు సామాజిక వర్గం, టీడీపీకి చెందిన వారే**

**..జతకట్టినప్పటికీ చంద్రబాబుపై మోదీకి నమ్మకం లేదు**

**..2024 ఎన్నికల్లో చంద్రబాబుకు 6 సీట్లకు మించి రావు**

**..ఓటమి భయంతోనే చంద్రబాబు వికృత చేష్టలు, అసత్య ఆరోపణలు**

**... వైఎస్సార్సీపీ పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి**

**నెల్లూరు, (మేజర్ న్యూస్)**ఇటీవల విశాఖపట్నంలో వెలుగులోకి వచ్చిన మాదక ద్రవ్యాల దిగుమతి వ్యవహారంలో సంబంధం ఉన్నవారంతా తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు సామాజిక వర్గానికి సంబంధించిన వారేనని విచారణలో తేలిందని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైఎస్సార్సీపీ పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని రాంమ్మూర్తి నగర్ లో తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల విశాఖపట్నంలో సంధ్య ఆక్వా ఎక్స్ పోర్ట్స్ అనే ఓ సంస్థ కంటైనర్ లో మాదక ద్రవ్యాలు తీసుకొచ్చినట్లు తెలిసింది. ఆ విషయాన్ని అనుకూలంగా మార్చుకుని టీడీపీ నేతలు వైఎస్సార్సీపీ పైన, తనపైనా, తమపార్టీ నాయకులపైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తీరా విషయం ఆరా తీస్తే ఆ కంపెనీకి సంబంధించిన వారంతా చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వారేనని, టీడీపీతో సంబంధం ఉన్న వారేనని తేలిందని అన్నారు. ఎదుట వ్యక్తి మీద బురద జల్లి తాము తప్పించుకోవచ్చన్నదే చంద్రబాబు పాలసీ అని అన్నారు. మాదక ద్రవ్యాలు దిగుమతి చేసుకున్న ఆ కంపెనీపైన సీబీఐ విచారణ జరుగుతోందని అన్నారు.డ్రగ్స్ దిగుమతి చేస్తున్న సమాచారం ఇంటర్ పోల్ వ్యవస్థకి అందడంతో వారు సీబీఐకి సమాచారం ఇచ్చారని అన్నారు.హాసీబీఐ రైడ్ చేయడంతో అసలు నిజాలు బయట పడ్డాయని, ఆ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు చంద్రబాబుకు సన్నిహితులని తేలిందని అన్నారు. ఆ కంపెనీలు చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వారివేనని తేలిందని అన్నారు. చంద్రబాబుతో పొత్తు పెట్టుకున్న ప్రధాని మోదీ సైతం బాబును నమ్మరని అన్నారు. మొక్కుబడిగా మాత్రమే పొత్తు పెట్టుకున్నారని అన్నారు. ఒక పార్లమెంట్ పార్టీ నాయకుడిగా ఏ దేశంలో ఎవరు అధికారంలోకి వచ్చినా వారిని అభినందిస్తూ ట్వీట్ చేస్తానని, అందులో భాగంగా బ్రెజిల్ లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడికి ట్వీట్ చేశానని అన్నారు. చంద్రబాబు దాన్ని అనుకూలంగా చేసుకొని ఆదేశంతో తనకు సంబంధాలు అంటగట్టి నిందారోపణలు చేయడం చంద్రబాబు



దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఇంతలా దిగజారి రాజకీయాలు చేయడం ఆయనకే చెల్లిందని అన్నారు. తొత్తులతో ప్రత్యర్థులపై నిందారోపణలు చేయిస్తుంటాడని అన్నారు. లాటిన్ అమెరికా దేశాల్లో 21 కోట్లకు పైగా జనాభా కల్గిన దేశం బ్రెజిల్. ఆ దేశంతో ఇండియాకు సత్సంబంధాలు ఉన్నాయి. అవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశం. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. బీజేపీతో రాష్ట్రంలో పొత్తు పెట్టుకున్న పార్టీ హాతెలుగుదేశం. ఆ దిశలో ఈ డ్రగ్స్ వ్యవహారంపై చంద్రబాబుకే ఎక్కువగా తెలుస్తుందని అన్నారు. చంద్రబాబు అవసరమైతే మోదీని పొగుడుతాడు లేదంటే తిడతాడు.. ఆ అనుభవంతో నెల్లూరు అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల నుంచి లభిస్తున్న మద్దతు చూస్తే తప్పనిసరిగా నెల్లూరు క్లీన్ స్వీప్ చేస్తామన్న నమ్మకం బలపడుతోందని అన్నారు. వైఎస్సార్సీపీ కి ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తేదేపా తప్పుడు ఆరోపణలు చేస్తోందని, అసత్య ఆరోపణలతో గెలవాలని ప్రయత్నిస్తోందని అన్నారు. అయితే టీడీపీకి మాత్రం ఎదురయ్యేది ఘోర పరాజయం మాత్రమేనని అన్నారు. ప్రజాధరణతో మా పార్టీ కార్యకర్తల్లో, నాయకుల్లో ఉత్సాహం ఉరకలేస్తుంది, 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి చేయాలన్న కసితో పని చేస్తున్నారని అన్నారు.అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ తమ పార్టీ నేతలు ప్రసన్నకుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ చేసినవి అసత్య ఆరోపణలు కావని, అవి అబ్జర్వేషన్లని అన్నారు. ఈ ఎన్నికలు నిజానికి, అబద్దానికి, ధర్మానికి, అధర్మానికి, వాస్తవానికి, అవాస్తవానికి జరుగుతున్న పోరాటం. అనైతిక యుద్ధం ప్రారంభించింది తేదేపా. ఎన్నికలు తరువాత తాను నెల్లూరులో ఉండనని అసత్య ప్రచారానికి దిగింది ఎవరని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గురించి కనీస అవగాహన హాలేని వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. అంతకు ముందు పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్సీపీలో చేరికల పర్వం కొనసాగుతూ ఉందని, ఇతర పార్టీల నుంచి మరిన్ని చేరికలు జరగనున్నట్లు తెలిపారు.

## మగాడివైతే సమాధానం చెప్పు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మగాడు అయితే నేను విజయ్ సాయి రెడ్డి చెప్పిన మాటలకు విలేకరుల సమావేశం పెట్టి సమాధానం చెప్పాలని కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు నలపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సవాల్ విసిరారు. బుచ్చిరెడ్డిపాలెం లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడారు నేను విజయసాయిడ్లు పత్రిక విలేకరుల సమావేశం మాట్లాడిన మాటలకు తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ మాటలకు నేరుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పే ధైర్యం లేక తన చెంచాలు, ఇంటిదగ్గర గేట్లు తీసే వాచ్మెన్లు, బాత్రూములు కడిగే వారి చేత ప్రెస్ మీట్ లు పెట్టించడం ఏమిటని ప్రశ్నించారు. నీకు సిగ్గు ఉందా బుద్ధి ఉందా మైకు పట్టుకుంటే వణికి పోతావు నీకెందుకు ఎంపీ టికెట్ అని విమర్శించారు. చంద్రబాబు నాయుడు రాజ్యసభ సీటు ఇవ్వకపోతే జగన్మోహన్ రెడ్డి రాజ్యసభ సీటు ఇచ్చి నేతను చేశారని విషయం గుర్తుందా అని ప్రశ్నించారు తాము తమ నియోజకవర్గంలో వెంట పెట్టుకుని తిరగబట్టే నీవు ప్రజల్లోకి వచ్చిన విషయం తెలుసుకోమని హితువు పలికారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎన్నోసార్లు జగన్మోహన్ రెడ్డి దేవుడని పొగిడి చంద్రబాబును బూతులు తిట్టిన రికార్డులు తాను వద్ద ఉన్నాయన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భాగవతం మొత్తం తమ వద్ద ఉందని తెలిపారు. తాము ఆ చెత్త విప్పుతామని భయపడి పోయి అయోమయంలో అర్థం కాక తన చెంచాలను ఎగదోస్తున్నారని తెలిపారు. కోవూరు నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయ్ సాయి రెడ్డి కోవూరు అసెంబ్లీ అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ల విజయం తధ్యమని తెలిపారు. గత ఎన్నికల్లో ప్రసన్న కుమార్ రెడ్డికి 39వేల ఎనిమిది వందల తొంబై ఓట్లు మెజార్టీ వస్తే ప్రస్తుత ఎన్నికల్లో 50 వేలు ఓట్లు పైగా మెజార్టీ వస్తుందన్నారు. నియోజకవర్గంలోని 324 పోలింగ్ స్టేషనులకు సంబంధించిన బూత్ కమిటీలు ఎన్నికల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో చెర్లో సతీష్ రెడ్డి టంగుటూరు మల్లారెడ్డి పిడుగు మధు తదితరులు పాల్గొన్నారు .

## మంచినీటి చలివేంద్రం ప్రారంభం



**సీతారామపురం మేజర్ న్యూస్**మండల పరిధిలోని పొకరాపల్లి జంక్షన్ వద్ద మండల తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జ్ చింతల శీను మంచినీటి చలివేంద్రాన్ని ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం తీవ్ర రూపం దాల్చడంతో అవసరమైన ప్రతి గ్రామం వద్ద చింతల ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచినీటి కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం పొలంగారి పల్లి గ్రామానికి చెందిన కోనేటి వెంకటయ్య లక్ష్మమ్మ కుమారుడు కోనేటి తిరుపతికి 10,000 రూపాయల పెళ్ళికి అనుకూల అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల మాజీ అధ్యక్షులు నేలటూరి అబ్రహం, గాజులపల్లి చంద్ర రెడ్డి, పోలంగారి పల్లి సర్పంచ్ ముత్తూరి వెంకటసుబ్బయ్య, మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొత్తంశెట్టి చెన్నకేశవులు, నెలటూరు జాషువా, పిన్ని రమణయ్య, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ ముత్తూరు సుమన్ తదితరులు పాల్గొన్నారు.